

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 437 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 23 ఫిబ్రవరి 2026 | వెల : 4/-


# రేవంత్‌రెడ్డికి బీజేపీ భయం పట్టుకుంది

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు.**



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు. కామారెడ్డిలో బీజేపీకి చైర్మన్ పదవి రాకుండా చేశారని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. ప్రజాహక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. బొల్లారం పీఎస్ నుంచి రాంచందర్ రావును విడుదల చేశారు. కామారెడ్డికి వెళ్లకూడదన్న షరతులతో ఆయన్ను విడుదల చేశారు పోలీసులు. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉంచితే, నేడు చలో కామారెడ్డికి తెలంగాణ బీజేపీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దాంతో రాంచందర్ సహా, ముఖ్య నేతల ఇళ్ల దగ్గర పోలీసులు మోహరించి వారిని కామారెడ్డి వెళ్లకుండా అడ్డుకున్నారు. ముందస్తు అరెస్టులు చేశారు. ఈ క్రమంలోనే రాంచందర్ రావును బొల్లారం పీఎస్‌కు తరలించారు.



## కాంగ్రెస్ 'నగ్న' రాజకీయాలు చేయాల్సిన పనేంటి?

- దేశంలోనే వేగవంతమైన మెట్రో... మీరట్‌లో ప్రారంభించిన ప్రధాని మోదీ
- గంటకు 120 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనున్న మెట్రో
- నమో భారత్ రైలు సేవలను కూడా ప్రారంభించిన ప్రధాని మోదీ
- పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన ఢిల్లీ-మీరట్ ఆర్‌ఆర్‌టీఎస్ కారిడార్
- ఈ మెట్రో గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది
- ఈ మీరట్ మెట్రో దేశంలోనే అతి వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలిచింది

# నీళ్ల విషయంలో రాజకీయాలొద్దు

- వచ్చే రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం
- దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రాజెక్టు పరిశీలన అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష
- గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని వ్యాఖ్య



ములుగు

గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుం దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు వివాదమే ఉండేది కాదని అభిప్రాయ పడ్డారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్?పై ఆయన పలు విమర్శలు గుప్పించారు. వచ్చే రెండు మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయడం వల్ల మిగతా వాటికి, భూ సేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఉందని తెలిపారు. రూ. 6వేల కోట్ల అంచనాతో మొదలుపెట్టిన దేవాదుల ప్రాజెక్టు ఇవాళ రూ. 18 వేలకోట్ల నిధులు అవసరమైన స్థితికి - మిగతా3లో

## కొత్త నేతలను వెతికే పనిలో

# కాంగ్రెస్



- వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ఇప్పటి నుంచే ఫోకస్
- వరుసగా సాధిస్తున్న రాజకీయ విజయాలు, పాలనాపరమైన సంస్కరలపై కాంగ్రెస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి
- రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఏఐసీసీ అగ్రనాయకత్వం హర్షం
- పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన వారిని ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించాలని హైకమాండ్ ఆదేశాలు

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత నుంచి వరుసగా సాధిస్తున్న రాజకీయ విజయాలు, పాలనాపరమైన సంస్కరలపై కాంగ్రెస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఏఐసీసీ అగ్రనాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రుల బృందం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఫోకస్ పెట్టినట్టు స్పష్టం చేసింది. పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన వారిని ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించాలని ఆదేశించారు. తెలంగాణలో గత రెండేళ్లలో పార్టీ సాధిస్తున్న పురోగతిని సమీక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడిని ఢిల్లీకి పిలిపించిన అధిష్ఠానం, దాదాపు రెండు గంటలపాటు లోతైన చర్చలు జరిపింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక మొదలు కొని ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల వరకు కాంగ్రెస్ సాధించిన ఫలితాల పట్ల మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం - మిగతా3లో

# ప్రజల ఆస్తులపై రేవంత్ కన్నుపడింది





- మూసీ పేరిట కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు
- "కేసీఆర్‌కు మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది.



## డిజిటల్ మోసాల బారిన పడొద్దు

- బ్యాంకు ఖాతాల పాస్‌వర్డ్స్ తరుచుగా మార్చండి
- కేవైసీ అప్‌డేట్, రీ కేవైసీ చేసేందుకు చిరాకు పడొద్దు
- బ్యాంకు ఖాతాల భద్రత కోసమే ఈ ప్రక్రియ
- 131వ మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



## ట్రంప్ మాస్టర్ ప్లాన్: ఖమేనీ, ఆయన కుమారుడిని అంతం చేసేలా వ్యూహం!

- ఇరాన్ సుప్రీం లీడర్‌ను లక్ష్యంగా చేసుకున్న అమెరికా
- మధ్యప్రాచ్యంలో భారీగా అమెరికా సైనికుల మోహరింపు
- చర్చలకు సిద్ధం.. యుద్ధానికీ సై అంటున్న ఇరాన్
- పరిమిత దాడుల ఆలోచనలో ఉన్నానన్న డొనాల్డ్ ట్రంప్
- పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయొచ్చని నిపుణుల హెచ్చరిక

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు విజయ్ ఎక్కడ్నించి పోటీ చేయాలో చెబుతున్న కార్యకర్తలు

- 2026 ఎన్నికల్లో పెరంబూరు నుంచి పోటీ చేయాలంటూ విజయ్‌కు విజ్ఞప్తి
- చెన్నైలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించిన టీవీకే కార్యకర్తలు
- డీఎంకేకు చెన్నై కోట కాదంటూ సవాల్ విసిరిన పార్టీ నేతలు
- ఉత్తర చెన్నైపై దృష్టి సారించిన తమిళగ వెట్రి కళగం



## తమిళనాడులో భారీ ఉగ్ర కుట్ర భగ్నం


- ఎనిమిది మంది అరెస్ట్
- ఐఎస్ఐ, బంగ్లాదేశ్ లింకులు
- దేశంలో ఉగ్రదాడికి ప్లాన్‌ను భగ్నం చేసిన పోలీసులు
- ఎనిమిది మంది అరెస్ట్



## 'భారత ప్రతిభను ఇతర దేశాలకు ధారపోస్తున్నాం'



# రాజీవ్ గాంధీ వాలీబాల్ టోర్నమెంట్ విజేత జ్ఞానాపురం





**మేడ్చల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** గత రెండు రోజులుగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గుండ్ల పోచంపల్లి డివిజన్ లో ఈశ్వరచంద్ర ఫౌండేషన్ చైర్మన్ గౌడవల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిసెల సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 30జట్లు పాల్గొనగా ఆదివారం నిర్వహించిన ఫైనల్ లో గుండ్ల పోచంపల్లి, జ్ఞానపురం మ్యాచ్ లో జ్ఞానాపురం విజేతగా నిలిచింది.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ కమిటీ అఫీషియల్ అధికార ప్రతినిధి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్,టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి 30000, రన్నరప్ 15000 నగదు బహుమతులను అందజేయడం జరిగింది. అనంతరం ఫౌండేషన్ చైర్మన్,మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత చెడు దారిన పట్టకుండా క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్నారని యంగ్ ఇండియా స్కూల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్ణయం అని అన్నారు. గుండ్ల పోచంపల్లి డివిజన్లో యువతకు అన్ని రకాలుగా రానున్న రోజుల్లో క్రీడలలో ప్రోత్సాహం ఉంటుందని యువతకు ప్రభుత్వ పరంగా అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈడివిజన్ నుంచి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆడేంత,క్రీడాకారులు ఎదగాలని సమాజంలో గుర్తింపు రావాలని పేరు ప్రఖ్యాతలు సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,టిపిసిసి అధికార ప్రతినిధి చరణ్ కౌశిక్ యాదవ్,నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి గోమారం రమణారెడ్డి, ఉదండపురం సత్యనారాయణ చీర్ల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్,గుండ్ల పోచంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, మేడ్చల్ నియోజకవర్గ ఏబ్లాక్ అధ్యక్షురాలు కోమలత తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మోసాల బారిన పడొద్దు

బ్యాంకు ఖాతాల పాస్‌వర్డ్‌లను తరుచుగా మారుస్తుండాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ)ని అప్‌డేట్ చేయమని, రీ-కేవైసీని చేయమని బ్యాంకు నుంచి వచ్చే రిక్వెస్టులను చూసి అస్సలు చిరాకు పడొద్దని ప్రజలను ఆయన కోరారు. సొంత డబ్బును కాపాడుకునేందుకే ఈ పనిని చేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఆదివారం రోజు 131వ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇప్పటికే బ్యాంకు ఖాతా కేవైసీని చేశాం కదా, దీన్ని మళ్లీమళ్లీ ఎందుకు చేయాలనే ప్రశ్న చాలామంది మదిలో ఉదయిస్తుంటుందని ప్రధాని అన్నారు. మళ్లీమళ్లీ కేవైసీ ఎందుకంటే, బ్యాంకు ఖాతా భద్రత కోసమే అని అందరూ గ్రహించాలని ఆయన పిలుపునిచ్చారు. డిజిటల్ అరెస్ట్ లాంటి ఆన్‌లైన్ ఆర్థిక మోసాల బారినపడకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. ఈ కాలంలో పెన్షన్, రాయితీలు, బీమా, యూపీఐ సహా అన్నీ బ్యాంకు ఖాతాతోనే లింకై ఉన్నాయని మోదీ గుర్తు చేశారు. అందుకే ఖాతాలకు మెరుగైన భద్రతను కల్పించేందుకు రీ కేవైసీని బ్యాంకులు చేయిస్తాయన్నారు.

**కేవైసీ పేరుతో ఫేక్ కాల్స్, మెసేజ్‌లు రావొచ్చు**

"అయితే కేవైసీ, రీ కేవైసీ పేరుతో కొంతమంది నేరగాళ్ల నుంచి ఫేక్ కాల్స్ వచ్చే ప్రమాదం ఉంది. వాళ్లు ఎస్ఎంఎస్‌లు, వెబ్ సైట్ లింక్స్ పంపే ముప్పు కూడా ఉంది. అందుకే కేవైసీ, రీ కేవైసీని నేరుగా బ్యాంకు బ్రాంచీలో చేయించండి. లేదంటే బ్యాంకు అధికారిక యాప్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేయండి. ఎవరికీ మీ ఓటీపీని, ఆధార్ నంబరును, బ్యాంకు ఖాతా వివరాలను చెప్పకండి. మీ బ్యాంకు ఖాతా పాస్‌వర్డ్‌లను తరుచుగా మారుస్తుండండి. ఇలాంటి అంశాలపై దేశ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇటీవలే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలను నిర్వహించింది. ఈ ఏడాది పొడవునా ఈ వారోత్సవాలు కొనసాగనున్నాయి. ఆర్‌బీఐ సూచనలను పాటించండి. మీ కేవైసీని అప్‌డేట్ చేసుకోండి" అని ప్రధాని మోదీ తెలిపారు.

**3 మేడిన్ ఇండియా ఏఐ మోడల్స్‌ను ఆవిష్కరించాం**

దిల్లీలో జరిగిన ఏఐ సదస్సు ద్వారా ఏఐ విభాగంలో భారత్ అద్భుత సామర్థ్యాలేంటో ప్రపంచానికి తెలిసొచ్చాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ సదస్సు వేళ మూడు మేడిన్ ఇండియా ఏఐ మోడల్స్‌ను భారత్ ఆవిష్కరించిందని ఆయన తెలిపారు.

ఈ జాబితాలో సర్వం ఏఐకు చెందిన లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్,



జ్ఞాని.ఏఐకు చెందిన వచన టెక్ట్స్ టు స్పీచ్ మోడల్, భారత్ జెన్స్‌కు చెందిన పరం2 17బీ బహుభాషా ఫౌండేషనల్ మోడల్ ఉన్నాయని చెప్పారు. వివిధ ప్రపంచ దేశాల నేతలు, పరిశ్రమ నిపుణులు, ఆవిష్కర్తలు, స్టార్టప్‌ల ప్రతినిధులను ఏఐ సదస్సు వేదికపైకి తేవడంలో భారత్ సక్సెస్ అయిందని ప్రధాని అన్నారు. ఆ సదస్సు సందర్భంగా పలువురు ప్రపంచ దేశాల నేతలు, టెక్ దిగ్గజ కంపెనీల సీఈఓలతో తాను కూడా భేటీ అయ్యానని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఏఐ శక్తిని ప్రపంచం ఎలా వినియోగిస్తుందనే దిశగా జరుగుతున్న కసరత్తులో ఈ ఏఐ సదస్సు ఒక టర్నింగ్ పాయింట్ లాంటిదన్నారు.

**ఆ రెండు ఆవిష్కరణలు ప్రపంచ నేతలకు నచ్చాయ్**

"భారత్ నిర్వహించిన ఏఐ సదస్సుకు చాలామంది ప్రపంచదేశాల నేతలు వచ్చారు. ఈ సదస్సు సందర్భంగా ప్రదర్శించిన భారతీయ ఏఐ ఆవిష్కరణలను నేను వాళ్లకు చూపించాను. ప్రపంచ దేశాల నేతలకు ప్రత్యేకించి రెండు ఆవిష్కరణలు బాగా నచ్చాయి. వీటిలో మొదటిది అమూల్ బూత్. ఇందులో పశువుల నిర్వహణతో ముడిపడిన ఏఐ యాప్‌లను ప్రదర్శించారు. సకాలంలో పశువులకు చికిత్సను అందించేందుకు ఏఐ టెక్నాలజీని ఎలా వినియోగించాలి అనేది అమూల్ బూత్‌లో వివరించారు. పాల డైరీ కార్యకలాపాలను, పశువులను ఎప్పటికప్పుడు సమర్థంగా ట్రాక్ చేసేందుకు పాడి రైతులకు ఏఐ వ్యవస్థలు ఎలా ఉపయోగపడతాయి అనే సమాచారాన్ని ఆ బూత్‌లో తెలియజేశారు" అని ప్రధాని మోదీ వివరించారు.

**ఏఐ టెక్నాలజీతో పురాణాలు, ఇతిహాసాల పరిరక్షణ**

"ఇక ప్రపంచ దేశాల నేతలకు నచ్చిన రెండో ఆవిష్కరణ భారత సంస్కృతి పరిరక్షణతో ముడిపడినది. ఏఐ టెక్నాలజీతో అత్యంత ప్రాచీన సుశ్రుత సంహిత గ్రంధానికి చెందిన తాళపత్రాల ఫొటోలను హైక్వాలిటీలో చూపించారు. తాళపత్రాలనూ చాలా ఈజీగా చదివే ఏర్పాటును ఏఐ టెక్నాలజీ చేసింది. సుశ్రుత సంహిత తాళపత్రాల ఫొటోలను మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లోకి మార్చారు. ఒక ఏఐ అవతార్‌ను క్రియేట్ చేసి, దాని ద్వారా తాళపత్రాలలోని ప్రాచీన లిపిని భారతీయ భాషల్లోకి, విదేశీ భాషల్లోకి అనువదించారు. ఇదంతా చూసి ప్రపంచ దేశాల నేతలు ఆశ్చర్యపోయారు. ఏఐ టెక్నాలజీ చలువతో భారతదేశ ప్రాచీన విజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశం తమకూ లభిస్తుందని వాళ్లు చెప్పారు. ఏఐ టెక్నాలజీతో మనం ప్రాచీన పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయ విజ్ఞానం, తాళపత్ర గ్రంధాలు, చేతిరాత ప్రతులను పరిరక్షించొచ్చు. ఈతరం ప్రజలు చదివేందుకు అనుగుణంగా వాటిని మార్చొచ్చు' ప్రధాని మోదీ తెలిపారు.

**జయలలిత ప్రజల గుండెల్లో నిలిచిపోతారు**

"ఫిబ్రవరి 24న తమిళనాడు మాజీ సీఎం జయలలిత జయంతి జరగబోతోంది. ఆమెకు ఈసందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. అమ్మ జయలలిత తమిళనాడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. కేరళకు చెందిన మామాంగం సంప్రదాయానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 250 ఏళ్ల తర్వాత మళ్లీ ఆ సంప్రదాయం కేరళలో జీవం పోసుకుంది. ఇది హర్షించే విషయం" అని ప్రధాని మోదీ చెప్పారు.

**ఆ టీ20 టీమ్‌లలో భారత సంతతి ప్లేయర్లే ఎక్కువ**

"అమెరికా, కెనడా, ఒమన్ సహా ఎన్నో దేశాల్లో భారత సంతతి క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. టీ2 వరల్డ్ కప్‌లో ఈవిషయం స్పష్టంగా కనిపించింది. కెనడా క్రికెట్ టీమ్‌లో ఎక్కువ మంది భారత సంతతి ప్లేయర్లే ఉన్నారు. ఆ టీమ్ కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌లోనే జన్మించారు. కెనడా టీమ్‌లోని నవనీత్ ధలివాల్ మన చండీగఢ్‌లోనే జన్మించారు. ఈ జాబితాలో హర్ష్ థాకెర్, శ్రేయాస్ మొవ్వ వంటి ప్లేయర్ల పేర్లు కూడా ఉన్నాయి. వీళ్లంతా కెనడా, భారత్‌లకు గర్వకారణంగా నిలుస్తున్నారు. అమెరికా టీమ్‌లో మోనాంక్ పటేల్, సౌరభ్ రంజనె, హర్మీత్ సింగ్, మిలింద్ కుమార్, ఒమన్ టీమ్‌లో జతీందర్ సింగ్, వినాయక్ శుక్లా, కరణ్ సోనావాలే, జై ఒదెద్రా, ఆశిష్ ఒదెద్రా అనే భారత సంతతి ప్లేయర్లు ఉన్నారు. న్యూజిలాండ్, యూఏఈ, ఇటలీ టీమ్‌లలోనూ భారత సంతతి ప్లేయర్లు ఉన్నారు. భారతీయులు ఎక్కడున్నా, భారత గడ్డతో అనుసంధానమై ఉంటారు. తాము పనిచేసే చోట అద్భుతంగా రాణిస్తారు.సూపర్ 8కు అమెరికా, కెనడా, ఒమన్ టీమ్‌లు క్వాలిఫై కానప్పటికీ, పెద్ద టీమ్‌లకు గట్టిపోటీని ఇచ్చాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ 'నగ్న' రాజకీయాలు చేయాల్సిన పనేంటి?

**లక్నో:** ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో కాంగ్రెస్ నగ్న రాజకీయాలపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఇప్పటికే నగ్నంగా ఉందనే విషయం? దేశ ప్రజలకు తెలుసు. మరీ దుస్తులు తీసివేయాల్సిన అవసరం ఏముంది? అని ప్రశ్నించారు. ఆదివారం ప్రధాని మోదీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్‌లో పర్యటిస్తున్నారు. పర్యటనలో 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ మెట్రో సేవల్ని ప్రారంభించారు. అనంతరం, ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరిగింది. ఆ సమ్మిట్‌లో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ భారత యువజన కాంగ్రెస్ కార్యకర్తలు (ఐవైసీ) చొక్కాలు విప్పి ఆందోళన చేపట్టారు. దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో సేవలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఈ సర్వీసులను లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ మీరట్ మెట్రో దేశంలోనే అతి వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలిచింది. మీరట్ మెట్రో సేవలు ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆధునిక రవాణా వ్యవస్థతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నమో భారత్ రైలు సేవలను కూడా ప్రధాని ప్రారంభించారు. ఢిల్లీ-మీరట్ మధ్య రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌పైనే మీరట్ మెట్రో కూడా నడవడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. దేశంలో ఒకే మౌలిక వసతులపై రెండు వేర్వేరు రైలు సేవలు నడవడం ఇదే తొలిసారి. నమో భారత్ రైలు సాధారణంగా గంటకు 160 కి.మీ., గరిష్ఠంగా 180 కి.మీ. వేగంతో ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రూ.12,390 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. 82 కిలోమీటర్ల ఢిల్లీ-మీరట్ నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభించారు. దీంతో ఢిల్లీ, మీరట్ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు విజయ్ ఎక్కడ్నించి పోటీ చేయాలో చెబుతున్న కార్యకర్తలు

తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం తమ వ్యూహాలకు పదును పెడుతోంది. ఇందులో భాగంగా, పార్టీ అధ్యక్షుడు విజయ్ పెరంబూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. ఉత్తర చెన్నైని రాబోయే రాజకీయ పోరుకు కేంద్రంగా మార్చాలన్న పార్టీ ఉద్దేశం దీని ద్వారా స్పష్టమవుతోంది. ఆదివారం చెన్నైలో జరిగిన పార్టీ సమావేశంలో టీవీకే ఎన్నికల ప్రచార నిర్వహణ కార్యదర్శి ఆదవ్ అర్జున ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పెరంబూరు నుంచి విజయ్ పోటీ చేయాలన్నది కార్యకర్తలందరి ఏకగ్రీవ అభిప్రాయమని ఆయన తెలిపారు. ఈ తీర్మానానికి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ మద్దతు తెలిపారు. కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తామని, వారి ఆకాంక్షను దళపతి విజయ్‌కు తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ డిమాండ్ వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ ఆదవ్ అర్జున కీలక వ్యాఖ్యలు చేశారు. పేదరికం ఎక్కువగా, ప్రజల అవసరాలు అధికంగా ఉన్న నియోజకవర్గాల నుంచే పోటీ చేయాలన్నది తమ పార్టీ సిద్ధాంతమని, ఉత్తర చెన్నైలోని పరిస్థితులు దీనికి సరిగ్గా సరిపోతాయని అన్నారు. పెరంబూరు, కొళత్తూరు, లేదా ఆర్.కె. నగర్ వంటి ఉత్తర చెన్నై నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకే విజయ్ కూడా మొగ్గు చూపుతున్నారని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో, అధికార డీఎంకేపై ఆదవ్ అర్జున విమర్శలు గుప్పించారు. చెన్నై డీఎంకేకు కంచుకోట అన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. "ఇకపై చెన్నై టీవీకేదే" అని ప్రకటించి, ఆ అభిప్రాయాన్ని మార్చడానికే తాము రాజధాని నుంచి ప్రచారం ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో డీఎంకే ఆధిపత్యం ఉందని చెబుతున్నా, స్థానిక బలమైన నేతలు ఇప్పుడు టీవీకే వైపు చూస్తున్నారని మంత్రి పి.కె. శేఖర్ బాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ పరిణామంతో, 2026 ఎన్నికల్లో చెన్నై కేంద్రంగా టీవీకే దూకుడుగా ప్రచారం చేయనుందన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

## ట్రంప్ మాస్టర్ ప్లాన్: ఖమేనీ, ఆయన కుమారుడిని అంతం చేసేలా వ్యూహం!

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. ఇరాన్ అణు కేంద్రాలపైనే కాకుండా, ఏకంగా ఆ దేశ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన వారసుడిగా భావిస్తున్న కుమారుడు మొజ్తాబా ఖమేనీలను లక్ష్యంగా చేసుకునే సైనిక ప్రణాళికలను అమెరికా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రముఖ వార్తా సంస్థ 'ఆక్సియోస్' ఒక కథనాన్ని ప్రచురించింది. ఇరాన్ తదుపరి పాలకుడిగా రేసులో ఉన్న మొజ్తాబా పేరు కూడా ఈ జాబితాలో ఉండటం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇరాన్ విషయంలో అన్ని రకాల ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని అమెరికా ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఒకవేళ యుద్ధం అనివార్యమైతే ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తొలగించేందుకు కూడా వెనుకాడబోమని ట్రంప్ సలహాదారు ఒకరు పేర్కొన్నారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత దాడులు చేసే ఆలోచనలో ఉన్నారా అన్న ప్రశ్నకు తాను దాని గురించి ఆలోచిస్తున్నానని అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా బదులిచ్చారు. చర్చలకు రావడానికి ఇరాన్‌కు 10-15 రోజులు సమయం ఇస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అమెరికా హెచ్చరికలపై ఇరాన్ కూడా ఘాటుగానే స్పందించింది. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని, అయితే దాడులు జరిగితే యుద్ధానికి కూడా వెనుకాడబోమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చీ తేల్చి చెప్పారు. అమెరికా దాడులకు పాల్పడితే మధ్యప్రాచ్యంలోని వారి సైనిక స్థావరాలే తమ తదుపరి లక్ష్యాలని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ ఇప్పటికే తెలియజేసింది.

ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా మధ్యప్రాచ్యంలో సైన్యాన్ని మోహరించింది. ఇప్పటికే రెండు అమెరికా విమాన వాహక నౌకలు ఇరాన్ తీరానికి సమీపంలో ఉన్నాయి. ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాల నుంచి వేలాది మంది సైనికులను వ్యూహాత్మక ప్రాంతాలకు తరలించింది. ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయవచ్చని, ఇది వినాశకర పరిణామాలకు కారణమవుతుందని అంతర్జాతీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## 'భారత ప్రతిభను ఇతర దేశాలకు ధారపోస్తున్నాం'

ఝఎ౯ాఞతీశీఝ శీఅ ×అఎఝఅ ఝశ్రీవత్ : ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. భారత్ ప్రపంచ దేశాలకు ప్రతిభను అందించే కేంద్రంగానే మిగిలిపోయిందని దుయ్యబట్టారు. సొంతంగా గ్లోబల్ టెక్నాలజీ ఉత్పత్తులను సృష్టించలేకపోయిందని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై అధికార బీజేపీ తీవ్రస్థాయిలో స్పందించింది.

ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సామ్ పిట్రోడా భారత సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 150 కోట్ల జనాభా కలిగిన దేశం ఇప్పటికీ విదేశీ సాంకేతికతపై ఆధారపడటం దురదృష్టకరమని అన్నారు. 'మనం భారీ స్థాయిలో యువ ప్రతిభను సృష్టించాం, కానీ అది ఇంకా 'ముడి' రూపంలోనే ఉంది. ఈ ప్రతిభ అంతా ప్రపంచవ్యాప్తంగా ఉన్న బహుళజాతి కంపెనీలకు ప్రోగ్రామింగ్, బ్యాంకింగ్, న్యాయ వ్యవస్థలు, తయారీ, లాజిస్టిక్స్ రంగాల్లో సేవ చేయడానికి ఉపయోగపడుతోంది. మనం మన సొంత ప్రతిభను ఇతరులకు సేవ చేయడానికి ధారపోస్తున్నాం' అని పేర్కొన్నారు. అంతేకాకుండా, పిట్రోడా మరికొన్ని ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారత్ మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీని గానీ, ప్రపంచ స్థాయి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను గానీ సృష్టించలేదని చెప్పుకొచ్చారు. కనీసం మొబైల్ ఫోన్ల కోసం ఒక ఆపరేటింగ్ సిస్టమ్‌ను కూడా తయారు చేయలేకపోయామన్నారు. ఇంత పెద్ద దేశానికి సొంత ఆపరేటింగ్ సిస్టమ్ లేకపోవడం నిజంగా సిగ్గుచేటని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**పిట్రోడాకు బీజేపీ కౌంటర్**

పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా సోషల్ మీడియా వేదికగా పిట్రోడా వ్యాఖ్యలకు ఖండించారు. దేశంలో తయారైన పలు ఆపరేటింగ్ సిస్టమ్‌ల పేర్లను ఆయన ప్రస్తావించారు. 'ముందుగా వాస్తవాలు తెలుసుకోండి. భారత్ వద్ద లినక్స్, మాయ ఓఎస్, ప్రైమ్‌ఓఎస్, భార్‌ఓఎస్, ఇండస్ ఓఎస్, చీఞఝబఝత్‌బఎ ౯ా వంటి స్వదేశీ ఆపరేటింగ్ సిస్టమ్స్ ఉన్నాయి. అబద్ధాలతో భారత్‌ను కించపరచడమే కాంగ్రెస్ పని' అని ఆయన మండిపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అయిన యూపీఐని భారత్ సృష్టించిందని, అది నేడు అనేక దేశాలకు ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. గ్లోబల్ టెక్నాలజీ రంగంలో భారత్ ఇప్పుడు 'నాయకత్వ' పాత్రకు చేరుకుందన్నారు. కరోనా కాలంలో భారత్ స్వదేశీ వ్యాక్సిన్లను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేసిందని, రక్షణ రంగంలో కూడా 'మేక్ ఇన్ ఇండియా' వేగంగా పుంజుకుంటోందని చెప్పారు.

**వివాదాలకు కేరాఫ్ అడ్రస్ పిట్రోడా**

సామ్ పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గత రెండు ఏళ్లలో ఆయిబీన చేసిన పలు కామెంట్స్ కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేశాయి. భారతదేశ వైవిధ్యాన్ని వివరిస్తూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీశాయి. తూర్పు భారతీయులు చైనీయుల్లా, పశ్చిమ భారతీయులు అరబ్బుల్లా, ఉత్తరాది వారు తెల్లజాతి వారిలా, దక్షిణాది వారు ఆఫ్రికన్లలా కనిపిస్తారని ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ప్రధాని మోదీ స్వయంగా స్పందిస్తూ, ఇది దేశ ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. ఫలితంగా పిట్రోడా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత మళ్లీ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. పాకిస్థాన్‌తో సంబంధాల విషయంలోనూ ఆయన అన్న మాటలు వివాదాస్పదంగా మారాయి. పొరుగు దేశాలతో, ముఖ్యంగా పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని పిట్రోడా సూచించారు. "నేను పాకిస్థాన్‌కు వెళ్లినప్పుడు నాకు సొంత ఇంట్లో ఉన్నట్లే అనిపించింది" అని ఆయన చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శించింది. అయోధ్య రామమందిర నిర్మాణం జరుగుతున్న సమయంలో 'రామమందిరం అసలైన సమస్యా? లేక నిరుద్యోగం, ద్రవ్యోల్బణమా?' అని ఆయన ప్రశ్నించారు. ఈ కామెంట్స్‌కు కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టాయి.

# సిగరెట్ ఊదేస్తున్నారు.?

**సిగరెట్లకు బానిసవుతున్న విద్యార్థులు,యువత**

**వాడవాడలా స్మోకింగ్ జోన్లు..పేరుకే కోప్టా చట్టం..అమలు మాత్రం శూన్యం**

**విద్యా సంస్థలకు దగ్గరలో సిగరెట్ల అమ్మకాలు..**

**పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు..ఆస్పత్రుల పాలవుతున్న యువత..**

**ఆందోళనలో విద్యార్థుల,యువత తల్లిదండ్రులు అధికారులు అరికట్టాలని విజ్ఞప్తి.**










సిగరెట్ తాగడం వల్ల అనారోగ్యబారిన పడతామని ఆరోగ్యనిపుణులు చెబుతున్నా కొందరు వ్యక్తులు దాని వ్యసనాన్ని మానుకోలేకపోతున్నారు.అయితే ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం సిగరెట్ కు అలవాటు పడడం ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది.చేగుంట మండల పరిధిలో గల్లీలో పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాల పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి.వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి.స్కూళ్లు,కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు,చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు,యువకులు గుంపులుగా నిలబడి సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది.కోప్టా చట్టం ప్రకారం స్కూల్ కు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని నిపుణులు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

**చేగుంట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** చేగుంట మండల పరిధిలో ఏ బడి,గుడి,కాలేజీ, గల్లీలో పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాలు,పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి.వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి.స్కూళ్లు,కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు,చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు యువకులు గుంపులుగా నిలబడి, ఛాయ్ బంకులలో ఒకే దగ్గర కూర్చుని సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. పెద్దలు హెచ్చరించినా వినడం లేదు.సంబంధిత శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్స్ చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది.సిగరెట్ తాగడం వల్ల విద్యార్థి దశలోనే ఆరోగ్యం క్షీణించి ఏమి చేయలేని స్థితిలోకి వెళుతున్నారు.

**విద్యార్థుల్లో పెరుగుతున్న ధూమపానం..**

18ఏళ్లు దాటిన యువకుల్లోనే ఎక్కువగా కనిపించిన సిగరెట్ అలవాటు ఇప్పుడు 10వ తరగతి,ఇంటర్ విద్యార్థులు స్టైల్ గా సినిమా హీరో లాగ రోడ్ల వెంబడి తాగడం ఈమధ్య ఫ్యాషన్ గా మారింది.టీ దుకాణాలలో,గల్లీ కొట్టులలో ఒక్కో సిగరెట్ పీస్ గా అమ్మడంతో ఫ్రెండ్ తో ట్రై చేద్దాం అనే భావన ఇలా చిన్న చిన్న కారణాలే పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి.సిగరెట్ తాగుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి.ఒకవైపు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నా,దీనిపై పట్టించుకునే అధికారులెవరూ కనిపించడం లేదు.

**పెరుగుతున్న క్యాన్సర్ కేసులు..**

రోజుకు 4,5 సిగరెట్లు తాగేవారిలో 10 ఏళ్లకు పైగా అలవాటు కొనసాగిన వారిలో లంగ్ క్యాన్సర్ తో పాటు,త్రోట్ క్యాన్సర్,హార్ట్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రులకు సైతం స్మోకింగ్ వల్ల వచ్చే కేసులు గత కొన్నేళ్లలో రెట్టింపయ్యాయని,చిన్న పిల్లలు పొగతాగడాన్ని అడ్డుకోకుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ధూమపానం చేసే వ్యక్తికి మాత్రమే కాకుండా అతని పక్కనున్న వారికి కూడా అనారోగ్యం క్యాన్సర్ బారిన పడే ప్రమాదం వెంటాడుతుంది. పిల్లల్లో ఆస్తమా, దగ్గు,ఊపిరితిత్తుల సమస్యలు పెరిగిపోవడానికి ఇదీ ప్రధాన కారణమని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**అధికారులు ఏం చేస్తున్నారు.?.**

పట్టణాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పే కోప్ట చట్టం పేరుకే ఉంది.సిగరెట్ అమ్మకానికి లైసెన్స్ లేదు. విద్యా సంస్థలకు100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం.మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఏవీఓపీఏ ఆధ్వర్యంలో చెస్,క్యారమ్స్ పోటీలు

**పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మణికొండలో ఆర్యవైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి మహాలక్ష్మి, కోశాధి కారి దేవి ప్రియల ఆధ్వర్యంలో శ్రీగాయత్రి స్కూల్లో చెస్,క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఏవీఓపీఏ రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ద శంకర్ జాతీయ చెస్ విన్నర్ రాజశేఖర్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో విజేతలుగా క్యారమ్స్ విభాగంలో మొదటి బహుమతి సాయి,వెంకటేష్,నందన్ రెండో బహుమతి చక్రధర్,హేమరాజ్,మూడో బహుమతి సాయి చరణ్,వర్ష గెలుపొందారు.చెస్ 9 సంవత్సరాలలోపు మొదటి బహుమతి వర్షిని కె,రెండవ బహుమతి చెవ్వ తేజ సాయి,మూడో బహుమతి జగదీష్ వాసుదేవ్ గెలుపొందారు.చెస్ 15 సంవత్సరాలలోపు మొదటి బహుమతి,రెండో బహుమతి,మూడో బహుమతి గెలుపొందారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గుట్ట మీద నరేందర్ లక్ష్మణరావు భాను ఆరీఫ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నగదు బహుమతికి సహకార అందించినటువంటి కుంభకర్ల ధనరాజ్ కు ఏవీఓపీఏ యూనిట్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ కందికొండ శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట రవికుమార్,సెక్రటరీ కాచం నాగరాజు వైస్ ప్రెసిడెంట్ వీర బొమ్మ రమేష్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్,మహిళా అధ్యక్షులు స్రవంతి,పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షులు వేణుమాధవ్,ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవ జ్యోతి యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్ జన్మదిన వేడుకలు







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**నవజ్యోతి యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,యువ నాయకుడు శ్యామలగంగాధర్ జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం యూత్ క్లబ్ ఆదరణలో ఘనంగా జరిగాయి.స్నేహితులు,కుటుంబ సభ్యులు, బంధువులు,నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు శ్యామల గంగాధర్ చేత కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించారు.స్నేహశీలి, సహృదయుడు శ్యామల గంగాధర్ అని కొనియాడారు.జన్మదిన వేడుకలలో తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూ డబ్ల్యు జె)రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి రవీందర్ మంగలారం కార్తీక్, సాయి సందీప్, డి నరసింహ రాజు వీర్లపల్లి నవీన్ కుమార్, అప్పారెడ్డి గూడెం మహేందర్, అప్పారెడ్డి గూడెం రాజు తో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## క్రేయాన్స్ హాస్పిటల్ లో రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ అధికారుల విచారణ



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22 (సూర్యరేఖ)**చికిత్స పొందుతు శనివారం మధ్నాహ్నం ఆరు నెలల బాలుడు మరణించిన బండ్లగూడ సన్ సిటీ లోని క్రేయాన్స్ హస్పిటల్ లో ఆదివారం రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.మీడియా లో వచ్చిన కథనాలు, ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈతనిఖీలు నిర్వహించినట్లు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డాక్టర్ లలితాదేవి తెలిపారు.తనిఖీల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ షీబా హయాత్,నోడల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్,నార్సింగి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ హుస్సేన్,డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్వేత,తో పాటు మరి కొంతమంది వైద్య సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారన్నారు.మరణించిన బాలునికి ఇచ్చిన ఇంజక్షన్ గడువు ముగిసిందా..లేదా అనే విషయం తెలియాల్సి ఉందన్నారు.సీసీ పుటేజీని పూర్తి స్థాయిలో పరిశీలించాల్సి ఉందని తెలిపారు.అద్దాలు పగిలి ఉండటంతో సీసీ పుటేజీని పరిశీలించలేక పోయామన్నారు.ఆసుపత్రిలో గడువు ముగిసిన కొన్ని మందులను పక్కన పెడితే వాటిని తీసుకుని ఈ ఇంజక్షన్ ను బాలునికి ఇచ్చారని వారి కుటుంబ సభ్యులు చెబుతున్నారని.మేం ఇచ్చిన ఇంజక్షన్ అది కాదని విచారణలో క్రేయాన్స్ హాస్పిటల్ సిబ్బంది చెప్పడం జరిగిందన్నారు.

**ఎన్ఐసీయు లేనప్పుడు బ్లడ్ ఇన్ఫెక్షన్ ఎక్కువ ఉన్న బాలుణ్ణి చేర్చుకోవడం పొరపాటు..**

క్రేయాన్స్ హాస్పిటల్ లో ఒక్కరే పీడియాట్రిషన్ డాక్టర్ ఉన్నారని,బ్లడ్ లో సీఆర్పీ 5 ఉండాల్సి ఉండగా, మరణించిన బాలుడు రామ్ కు 156 ఉన్నట్లు రిపోర్ట్ లు చెబుతున్నాయని,అలాంటప్పుడు ఆబాలుణ్ణి ఆసుపత్రిలో చేర్చుకోకుండ అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రికి సిఫార్సు చేస్తే బాగుండేదని రంగారెడ్డి జిల్లా డీఎం హెచ్ డాక్టర్ లలితాదేవి తెలిపారు. ఆ విషయంలో ఆసుపత్రి నిర్వాహకులది తప్పే అన్నారు. సోమవారం ఆసుపత్రికి చిన్న పిల్లల వైద్య నిపుణులను విచారణ కోసం పంపిస్తామన్నారు. అప్పటి వరకు ఆసుపత్రి మూసే ఉంటుందన్నారు.

**నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తప్పవు..**

**డాక్టర్ లలితాదేవి,రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ ఓ**

నిబంధనలకు విరుద్ధంగా హస్పిటల్స్ నడిపేవారి పట్ల చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎలాంటి అర్హతలు లేకుండా ఆసుపత్రులు నడిపిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలి.వారిపై తప్పకుండ చర్యలు తీసుకుంటాం.

## నీళ్ల విషయంలో రాజకీయాలొద్దు

-మొదటిపేజీ తరువాయి

చేరుకుందన్నారు. అన్ని ప్రాజెక్టులపై సమీక్ష చేసి పూర్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలన్నారు. మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం నిరుపయోగమైనా అత్యధికంగా వరి దిగుబడి వస్తోందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో చర్చించామని చెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారని, తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వివరించారు. పదేళ్లు వాళ్లేం చేశారో ఈ ప్రభుత్వం ఏ చేసిందో సభలో చర్చిస్తామన్నారు. ప్రతిపక్షం వారు సూచనలు చేస్తే మేం స్వీకరిస్తామన్న రేవంత్ రెడ్డి జలాల విషయంలో ఏపీకి సహకరిస్తున్నామనేది పూర్తిగా అసంబద్ధమని తెలిపారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దామని ప్రజలు, నీళ్ల విషయంలో కాదని ఆయన హితవు పలికారు. పలు ఎన్నికల్లో తీర్పు చూసిన తర్వాతైనా బీఆర్ఎస్ నేతలు మారకపోవటం విచారకరమన్నారు. ఆ పార్టీని మళ్లీ గెలిపించకపోవడం ప్రజల తప్పనట్లుగా వారు వ్యవహరిస్తున్నారన్నారు. ఓటు వేసిన ప్రజలను బహిష్కరించినట్లు చేయటం సరికాదని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజలను తప్పుపట్టడం మానేసి విజ్ఞతగా వ్యవహరించాలని హితవు పలికారు.

“గోదావరి నదీ జలాలలకు సంబంధించిన ప్రాజెక్టులను మనం ఈ పదేళ్లలో పూర్తి చేసుకుని 967 టీఎంసీలను వినియోగం లోకి తెచ్చుకుని ఉంటే ఈనాడు వరద జాలల విషయంలో కూడా వాటాలు అడిగే పరిస్థితి ఉండేది. కాళేశ్వరం ప్రాజెక్టుకే అధిక నిధులు కేటాయించడం వల్ల మిగిలిన వాటికి నిధులు ఇవ్వడానికి వెతుక్కునే పరిస్థితి వచ్చింది. రాబోవు రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయాలని చిత్తశుద్ధితో ఇక్కడకు వచ్చాం. అన్ని ప్రాజెక్టులపై పూర్తిస్థాయిలో సమీక్ష చేసి పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తాం”– రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుంటాం : సీఎం కుర్చీ అనేది ప్రతిసారి వారసత్వంగా దక్కదని రేవంత్ రెడ్డి అన్నారు. టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వరుసగా రెండుసార్లు చొప్పున ప్రజలు అవకాశం ఇచ్చారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు మరో అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను గాలికి వదిలేయమని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టులను వృథాగా వదిలేసేది లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిపుణుల సూచన ప్రకారం మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తామని వెల్లడించారు. విపక్షం అసెంబ్లీకి వచ్చి గోదావరి జలాలపై సూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు. ఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే దిశలో ఉన్నామని వెల్లడించారు.

## ప్రజల ఆస్తులపై రేవంత్ కన్నుపడింది

హైదరాబాద్: మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. ఆదివారం ఆయన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ వల్ల నష్టపోతున్న బాపు ఘాట్ మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులపై రేవంత్ కన్నుపడిందని మండిపడ్డారు. మూసీ పేరిట కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందంటూ దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణను బీఆర్ఎస్ వ్యతిరేకించడం లేదని హరీష్‌రావు అన్నారు. “కేసీఆర్‌కు మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. ఆ అపార్ట్‌మెంట్ వార్ రూమ్ నుండే .బీఆర్ఎస్ విజనరీ డాక్యుమెంట్‌ను తయారు చేశారు. ఈ అపార్ట్‌మెంట్‌కు కేసీఆర్ మూడుసార్లు వచ్చారు. మంచి నీరు లేవని.. అపార్ట్‌మెంట్ వాసులు కేసీఆర్‌ను కలిస్తే.. కేసీఆర్ వెంటనే మంచి నీటి సదుపాయాన్ని ప్రత్యేక పైప్లైన్ ద్వారా నీరు అందించారు. అపార్ట్‌మెంట్ వాసులను కేసీఆర్ నిలబెడితే రేవంత్ రెడ్డి కూల్చేస్తున్నాడు. మూసీ పేరుతో పేదల ఇండ్లు కూల్చొద్దు.. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయొద్దు. ..రేవంత్ ఏది చేసిన రియల్ వ్యాపారం కోసమే.. మూసీ పేరుతో భూములు లాక్కొని బడా వ్యాపారులకు ఈ భూములు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు కానీ పేదల ఇండ్లు కూల్చేస్తున్నారు.

# కేసీఆర్ మంచి నీళ్లు ఇచ్చి బతుకులను నిలబెడితే..
# సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లు పెట్టి జీవితాలతో ఆటలాడుతున్నాడు..

ఇండ్లు కూల్చడమంటే ప్రజల బతుకులను కూల్చడమే..

నీకేంటి రేవంత్ రెడ్డి..జూబ్లీహిల్స్‌లో 100కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటున్నావు..రోడ్డున పడేది పేదలు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల రేట్లు పడిపోయాయి..హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పడిపోయింది


హైడ్రా ముసుగులో దోపిడీ..

భయపడకండి..మీకు అండగా ఉంటాం..మధు పార్క్ అపార్ట్‌మెంట్ వాసులకు హరీశ్‌రావు భరోసా

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** కేసీఆర్ మంచి నీళ్లు ఇచ్చి బతుకులను నిలబెడితే.. సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లు పెట్టి వారి జీవితాలను కూలగొడుతున్నాడని మాజీ మంత్రి,బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. డీపీఆర్ లేదు..ఎఫ్‌టీఎల్ తేలలేదు..అనుమతులు లేవు..ఏ చట్టం ప్రకారం ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు.ఇండ్లు కూల్చే బదులు నీళ్ల ట్యాంకులో విషం కలిపి చంపండి అని తల్లులు ఆవేదన చెందుతున్నా ఈ ప్రభుత్వానికి కనీస కనికరం లేదా అని ప్రశ్నించారు.మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులు భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఇండ్లు కోల్పోతున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్ బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మాజీ మంత్రి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు,పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,మాధవరం కృష్ణారావు,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్ రెడ్డి తదితరులు కలిసి ఆదివారం పరామర్శించారు.కేసీఆర్ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపిన హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మేం మూసీ శుద్ధికి వ్యతిరేకం కాదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఎస్టీపీలు కట్టు,మురుగునీరు రాకుండా చెయ్, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం పైపులైన్లతో గోదావరి నీళ్లతో మూసీని శుద్ధి చెయ్.కానీ మూసీ అభివృద్ధి పేరిట పేదల ఇండ్లు కూల్చడాన్ని మాత్రమే మేం వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.బాపు ఘాట్ వద్ద అహింసా మూర్తిగాంధీ విగ్రహం పెట్టి ఆరాధించాలి తప్ప..ఆ విగ్రహం,నిర్మాణం పేరిట ప్రజల ఇండ్లు కూల్చుతూ,హింసాత్మక మార్గంలో భయాందోళనలకు గురిచేయడం దుర్మార్గమని మండిపడ్డారు.ఇండ్లు ఖాళీ చేస్తారా,లేక జేసీబీ పంపి కూల్చమంటారా అని అధికారులు బెదిరిస్తున్నారని తెలిపారు.రేవంత్ రెడ్డికి ఈ అపార్ట్‌మెంట్ అంటే కేవలం ఇటుకలు,సిమెంట్ మాత్రమే కావచ్చు..కానీ ఒక మధ్యతరగతి వాడికి రెక్కలు ముక్కలు చేసుకుని,బ్యాంకుల చుట్టూ తిరిగి అప్పులు తెచ్చుకుని కట్టుకున్న జీవితకాలపు సొంతింటి కల అది అని పేర్కొన్నారు.ఇండ్లు కూల్చడమంటే ఇక్కడి బతుకులను కూల్చడమే అని స్పష్టం చేశారు.పసిపిల్లలు కంటిమీద కునుకు లేకుండా రేపు పరీక్షలు ఎలా రాస్తారని ప్రశ్నించారు. నీకేంటి రేవంత్ రెడ్డి. జూబ్లీహిల్స్‌లో 100కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటున్నావు.రోడ్డున పడేది ఈ పేదలు అని అన్నారు.ఇప్పటివరకు



మూసీ ప్రాజెక్టుకు అసలు డీపీఆర్ లేదు. ఎఫ్‌టీఎల్ ఫిక్స్ కాలేదు. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ రాలేదు.కనీసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ కూడా జరగలేదని హరీశ్‌రావు తెలిపారు.అలాంటప్పుడు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇందాక ఒక సోదరి మాట్లాడుతూ 'వి వాంట్ కేసీఆర్ బ్యాక్' అని అన్నారని.. రాష్ట్రంలో కచ్చితంగా వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. అప్పుడు ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని బాగు చేసి చూపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల రేట్లు పడిపోయాయని పేర్కొన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పడిపోయిందని..ఎక్కడ చూసినా దోపిడీయే అని విమర్శించారు. హైడ్రా ముసుగులో దోపిడీ, మూసీ ప్రాజెక్టు విషయంలో దోపిడీ,ఫ్యూచర్ సిటీ పేరిట,సెంట్రల్ యూనివర్సిటీ పేరిట,భూముల అమ్మకాల పేరిట అంతా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.మేం కేవలం రాజకీయాల కోసం కాదు, ప్రజల కోసం,హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసమే మేం మాట్లాడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం భేషజాలకు,పట్టింపులకు పోకుండా. మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు.పక్కనే ఓపెన్ ల్యాండ్స్ ఉన్నాయి,వాటిని డెవలప్ చేసుకోవాలని సూచించారు.అంతే కానీ మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను ఛిద్రం చేయకండని హెచ్చరించారు.మా ఇండ్లు కూలగొట్టే బదులు..మా నీళ్ల ట్యాంకులో విషం కలిపితే మేమంతా తాగి చచ్చిపోతాం..మమ్మల్ని చంపండి అని ఇక్కడ ఒక తల్లి అన్న మాట నన్ను ఎంతగానో కలచివేసిందని అన్నారు. మీరెవరూ ఆందోళన చెందకండి, భయపడకండని సూచించారు.రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ అక్రమాలపై ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్



పక్షాన మీకు అండగా నిలబడి,చట్టపరంగా పూర్తి స్థాయి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు..

**-ఎవరూ అధైర్యపడొద్దు..బీఆర్ఎస్ అండగా ఉంటుంది..**


**మూసీ బాధితులకు సబితాఇంద్రారెడ్డి భరోసా**

గాంధీ సరోవర్ పేరిట మధుపార్క్ అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌పై బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈనేపథ్యంలో బాధిత కుటుంబాలను మాజీ మంత్రులు హరీశ్‌రావు,పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,మాధవరం కృష్ణారావు,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్ రెడ్డి తదితరులు కలిసి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా మూసీ బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.మూసీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని మూసీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టుతో వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. మూసీ డెవలప్‌మెంట్ చేసుకోండి కానీ.. మా ఇండ్లను మాత్రం లాక్కోకండని సూచించారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.మూసీ ప్రాజెక్టులో గాంధీ విగ్రహం అవసరమే లేదని తెలిపారు.ఈ ప్రభుత్వానికి మానవత్వం లేదని మండిపడ్డారు.ఒక్క ఇల్లును కూడా టచ్ చేయకుండా రేవంత్ రెడ్డి అరాచకాన్ని మేం అడ్డుకుంటామని తెలిపారు.ఎవరూ అధైర్య పడొద్దని..బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఒక్క ఇల్లును కూడా టచ్ చేయకుండా మూసీ డెవలప్‌మెంట్ చేయాలని కేసీఆర్ సూచించారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.మూసీ బాధితుల ఆవేదన చాలా బాధగా అనిపిస్తోందని అన్నారు. మూసీ అని చెప్పి ప్రజల ఇల్లు కూల్చడం సరికాదని హితవు పలికారు.



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ నివాసంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోది 131వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులతో కలిసి వీక్షించారు.

## ఎస్ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో భవానీ మాత విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



**దామరగిద్ద,ఫిబ్రవరి22 (సూర్యరేఖ) :** దామరగిద్ద ఎస్ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన 25 వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు ఎస్ఎస్ కే సమాజ్ అధ్యక్షులు,కమిటీ సభ్యులు అన్నారు.వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హారతి ప్రత్యేక పూజలు ప్రభురాజ్ రఘునాథరావు ఠక్ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వాంగ్మయి జన్మదిన వేడుకలు




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ తొలుకంటి ప్రేందాస్ గౌడ్,సుజాత,ల కుమారుడు తోలుకంటి రవికాంత్ గౌడ్,దీపిక,ల కుమార్తె వాంగ్మయి మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి దుర్గానగర్ లోని దుర్గాకన్వెన్షన్ లో కన్నుల పండుగగా జరిగాయి.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని వాంగ్మయిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,కుటుంబ సభ్యులు బంధువులు,స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

## కొత్త నేతలను వెతికే పనిలో కాంగ్రెస్

చేశారు. రాష్ట్రంలో సుమారు 80 శాతం మంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఆస్వాదిస్తు న్నారని, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని ఖర్గే కొనియాడారు. ఇప్పటి వరకు అన్ని సానుకూలంగా సాగాయని, భవిష్యత్‌లో కూడా ఇదే పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని నాయకత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోనే మంత్రులు తమ శాఖల పనితీరును, అమలు చేస్తున్న కీలక పథకాలను అధిష్ఠానానికి వివరించారు. సమ్మక్క సారలమ్మ జాతరను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించిన తీరును మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివేదిక ఇచ్చారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, భూభారతి కార్యక్రమం ద్వారా చేపట్టిన భూసర్వే వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పామాయిల్ తోటల పెంపకం, దాని వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. గిగ్ వర్కర్స్ కోసం ప్రభుత్వం తీసుకురాబోతున్న కొత్త విధానం గురించి మంత్రి వివేక్ వివరించగా, ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా తీసుకురావాలని రాహుల్ సూచించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన సమ్మక్క- సారలమ్మ జాతర నిర్వహణపై రాహుల్ గాంధీ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ జాతర చరిత్ర, ప్రభుత్వం అక్కడ చేపట్టిన కొత్త నిర్మాణాల గురించి తెలుసుకున్న ఆయన, సమ్మక్క-సారలమ్మపై జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ఒక సినిమా తీస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. జాత విజయవంతం కావడంపై అభినందిస్తూ తనను కూడా ఆహ్వానించి ఉంటే వచ్చే వాళ్లమని అన్నారు. పాలనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై కూడా ఢిల్లీ వేదికగా చర్చ జరిగింది. ఇటీవల ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై అధిష్ఠానం ఆరా తీసింది. త్వరలోనే ఆయనను ఢిల్లీకి పిలిపించి మాట్లాడతామని అగ్రనేతలు అన్నట్టు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికల అంశంపై మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్‌తో విడిగా చర్చించనున్నారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చాలని హైకమాండ్ ఆదేశించింది. మరోవైపు కరీంనగర్ కార్పొరేషన్ ఫలితాల విషయంలో మాత్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆ స్థానాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదని రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ ప్రశ్నించగా, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఇచ్చిన వివరణ పట్ల వారు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రివర్గమంతా ఢిల్లీ పర్యటనకు వెళ్లడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఫామ్‌హౌస్ నుంచి పాలన చేయడం తప్పని, జాతీయ పార్టీ నాయకత్వానికి కలవడం ఎలా తప్పు అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ దిల్లీలో పార్టీ కార్యాలయం ఎందుకు నిర్మించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల్లో అత్యధికం ఇప్పటికే అమలు చేస్తున్నామని, కేసీఆర్‌లా తాము ప్రజలను వదిలేసి పోయే రకం కాదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మార్చి రెండో వారానికిల్లా నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. మిగిలిన పీసీసీ కార్యవర్గ పోస్టులు, జిల్లా, బ్లాక్ కమిటీలను కూడా అదే గడువులోగా భర్తీ చేస్తామని మహేష్ కుమారు గౌడ్ వెల్లడించారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో పని చేయడం వల్లే స్థానిక సంస్థల్లో మంచి ఫలితాలు వచ్చాయని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వివరించారు.

# కుటుంబ నిర్మాణంలో మహిళ చొరవ మరువలేనిది





**నవ యువ యూత్ క్లబ్,మానవ సేవే మాధవ సేవా సంస్థల ప్రతినిధులు ఏర్వ కుమారస్వామి,గొంత్యాల శ్రీనివాస్,లు**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ) :** కుటుంబ నిర్మాణంలో మహిళ చొరవ మరువలేనిదని నవ యువ యూత్ క్లబ్,మానవ సేవే మాధవ సేవా సంస్థల ప్రతినిధులు ఏర్వ కుమారస్వామి, గొంత్యాల శ్రీనివాస్,లు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేలా నిర్వహించిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.స్థానిక నవ యువ యూత్ క్లబ్,మానవ సేవే మాధవ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని భావన ఋషికాలనీలో గల శ్రీమార్కండేయ ట్రస్ట్ భవనంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళ–సమాజ ప్రగతి అనే ప్రధాన ఇతివృత్తంపై నిర్వహించిన ఈ పోటీల్లో సేవా భారతి విద్యార్థులు పాల్గొని మారుతున్న కాలంలో మహిళల పాత్ర,వారి ఎదుగుదల,వారు ఎదుర్కొంటున్న సవాళ్లు,సాధికారత వంటి అంశాలపై విద్యార్థులు తమ విజ్ఞానాన్ని వ్యాసాల రూపంలో అద్భుతంగా పొందుపరిచారు. విద్యార్థుల భాగస్వామ్యంతో ట్రస్ట్ భవనం కోలాహలంగా మారింది.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఏర్వ కుమారస్వామి,గొంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ...నేటి తరం యువతలో మహిళల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు.సమాజంలో స్త్రీశక్తి ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల వ్యాసాలను నిష్పాక్షికంగా పరిశీలించి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఎంపికైన విజేతలకు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక వేడుకలో ఘనంగా బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సామల యాదయ్య,కీలుగు దినేష్,హేమలత, వనజ,మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ,ఎంసీఏ కోర్సులు ప్రారంభించాలి

**విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కోతిమీర్కర్ వినయ్ కుమార్ డిమాండ్.**

**కామారెడ్డి,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోతిమీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడారు. జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా అధికారపక్ష ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అలీ మరియు స్థానిక బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అవినీతి ఆరోపణలపై పరస్పరం ప్రెస్ మీట్లు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. నిజంగా అభివృద్ధి పట్ల శ్రద్ధ ఉంటే, తమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా కోర్సులు అందుబాటులో లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా ఎంబీఏ,ఎంసీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గతంలో షబ్బీర్ అలీ కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినా,ఇప్పటికీ ఆదిశగా చర్యలు కనిపించడం లేదన్నారు. ఎంబీఏ ఎంసీఏ చదవాలంటే విద్యార్థులు నిజామాబాద్ లేదా హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందని, అక్కడ అధిక ఫీజులు,వసతి ఖర్చులు భరించలేక పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరం నుంచే కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ,ఎంసీఏ కోర్సులను ప్రారంభించాలని అలాగే జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మరియు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు మాజీ మంత్రివర్యు ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ కృషి చేయాలని తెలిపారు.



## రాయికల్ మున్సిపల్ చైర్మన్ రవీందర్,వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, లను సన్మానించిన అంబేద్కర్ సంఘ సభ్యులు



**రాయికల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్,వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి,లను పట్టణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలహారాలు వేసి శాలువాలతో యువజన సంఘం సత్కరించింది. ఈ సందర్భంగా చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ...యువతకు ఏ అవసరమున్న నా దగ్గరికి రావచ్చని,అభివృద్ధి కొరకు మనం పోటీ పడాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి కుమారుడు మచ్చ శేఖర్,ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసయ్య, రాజేందర్,సుభాష్,హనుమాన్లు,రాజేష్,స్వామి,రవి, గంగ రాజం గంగాధర్,శీను,నరేందర్,అంబేద్కర్ సంఘ సభ్యులు కులస్తులు పాల్గొన్నారు

## ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జిల్లాకు ప్రతిష్టాత్మకం.

**జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో జరగనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జిల్లాకు ప్రతిష్టాత్మకమని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ఈసారి భక్తులు రద్దీ గత ఏడాదితో పోలిస్తే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అంచనావేశారు. మంచిర్యాల్,కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్, జిల్లాల నుండి అధిక శాతం భక్తులు వస్తారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు పారిశుద్ధ్యం వైద్య సేవలు క్యూలైన్లు నిర్వహణ మంచిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్నదాన కేంద్రాలు,సూచిక బోర్డులు,చలువ పందిర్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గ్రామస్తులు పట్టణ వాసులు మున్సిపాలిటి అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ రాత్రి నమాజ్‌ల కోసం ఉప్పల్ మసీదుల్లో ఫాగింగ్..

**ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)**





**ఉప్పల్, ఫిబ్రవరి 22 (సూర్యరేఖ)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాత్రి ప్రార్థనల సందర్భంగా మసీదుల్లో దోమల సమస్య లేకుండా చూడాలనే ఉద్దేశంతో ఉప్పల్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాత్రి ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ఆధ్వర్యంలో ఉప్పల్ పరిధిలోని ప్రధాన మసీదుల్లో ఫాగింగ్ స్ప్రే కార్యక్రమం నిర్వహించారు. బీరప్పగడ్డ ప్రాంతంలోని ఏక్ మినార్ మసీదు,బీరప్పగడ్డ మసీదు,కళ్యాణిపురి మసీదు సహా ఇతర మసీదుల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపట్టారు. రంజాన్ రాత్రి నమాజ్‌ల సమయంలో భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భం గా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ. పవిత్ర రంజాన్ నెలలో భక్తుల ఆరోగ్యం మరియుసౌకర్యం తమ ప్రాధాన్యత అని తెలి పారు. ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమా లు నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చా రు. స్థానిక ప్రజలు,మసీదు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇర్షా ద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)ను అభినందించారు.

## జనసేన కార్యకర్తల క్షేమం కొరకు ప్రవేశపెట్టిన రూ.400 క్రియాసిలక సభ్యత్వం





**జగిత్యాల నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ బెక్కశీ జనార్ధన్**

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**జనసైనికుల క్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన రూ. 400 కట్టి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే రూ.రెండు లక్షల వరకు ప్రమాదభీమా వర్తిస్తుంది. ఏదైనా ప్రమాదంలో పూర్తిగా అంగవైఖల్యం ఏర్పడిన లేదా దురదృష్టవశాత్తు మరణించిన జనసైనికుల కుటుంబానికి ఐదు లక్షలు లైఫ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. సహజ మరణం సంభావిస్తే రూ.లక్ష పార్టీ నుండి ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. కావున ప్రతి జనసైనికుడు బాధ్యతగా క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బెక్కం జనార్దన్ తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వం తీసుకొని గ్రామానికి, పట్టణనికి, రాష్ట్రానికి,దేశానికి సేవ చేయవచ్చని అయన ఈ సందర్భంగా తెలిపార.

## కెసిఆర్ గృహలక్ష్మి పథకాశీలో ఇల్లు నిర్మించిన వారికి సీఎం రేవంత్ రెడ్డి డబ్బులు చెల్లిస్తారు.!

**రాయికల్ మండల మాజీ కో-ఆప్షన్ నెంబర్ ముఖీద్**



**రాయికల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో మంజూరు పత్రఓ ఇచ్చిన వారికి ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్మెంట్ లేవల్ పని పూర్తయిన డబ్బులు మంజూరు కాని వారికి మిగతా పని నిర్మాణశీ చేపట్టటనికి వారికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న శుభ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం అల్లిపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిని కలిసి వారి వివరాలు అడిగి సంబంధించినా అధికారులకు ఇవ్వడం జరిగింది. వారి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడానికి మంజూరు ఇప్పించడం జరుగుతుంది ఇలా గతంలో గృహలక్ష్మి పథకంలో కెసిఆర్ ప్రభుత్వం మంజూరు పత్రాలు ఇచ్చినవారు బేస్మెంట్ లేవల్ పని పూర్తి అయి డబ్బులు రాని వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి అవకాశం కల్పిస్తున్నారని,ఎవరైనా ఉంటే మండలంలో మండల అభివృద్ధి అధికారిని కలవాలని రాయికల్ మండల్ కో-ఆప్షన్ నెంబర్ మాజీ ముఖిద్ తెలిపారు. అధికారులు ఏమైనా అంటే ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ను క్యాంప్ కార్యాలయంలో కలవాలని సూచించారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి




**రాయికల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ భూపతిపూర్ గ్రామం శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మరియు కళ్యాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపతిపూర్ సర్పంచ్ గుర్రం భావన-మహేందర్ గౌడ్, సింగల్ విండో మాజీ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,బిజెపి నాయకులు మంగళారపులక్ష్మీనారాయణ బొడ్డుపల్లి జగన్ తిప్పిరెడ్డి రాజశేఖర్,రమేష్ రెడ్డి,ఏలేటి రాజేశ్వర్ రెడ్డి,పృథ్వీరాజ్,కామిని హరీష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వధువివాహానికి పుస్తె మట్టెలను అందించిన మెదక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్



**నిజాంపేట,ఫిబ్రవరి22 (సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన ఆకుల రాజ్యం కుమార్తె అంజలి వివాహానికి మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెదక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తాడెం వెంకటేష్, వధువు వివాహానికి ఆదివారం పుస్తె మట్టెలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, దుబ్బరాజు, ఆకుల లక్ష్మీనారాయణ ఎల్లం,మున్నూరు కాపుకుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..




**నిజాంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం పోచమ్మల కులానికి చెందిన గంగారపు రాములు(53) అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొమ్మట బాబు లక్ష్మాగౌడ్ నసీరుద్దీన్ మహేందర్ రెడ్డి మారుతి దేశెట్టి లింగం,రాజు,జెడ్ చెరువు తండా సర్పంచ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లి సింగల్ విండో వైస్ చైర్మన్ తీర్మాని రమణ మల్యాలవరద కాలువలో పడి మృతి

**ఈమృతిపై పలు సందేహాలు.?**

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా మల్యాల వర్ధకాలువలో కారు బోల్తా పడిన ఘటనలో పెగడపల్లి మండలం సుద్ద పెల్లికి చెందిన బిజెపి నేత పెగడపల్లి సింగల్ విండో వైస్ చైర్మన్ తీర్మాని రమణ(53)మృతి చెందారు. ఈనెల 18న ఇంటి నుంచి కారులో వెళ్లిన ఆయన తిరిగి రాకపోవడంతో పెగడపల్లి పోలీస్ స్టేషన్లో కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా పోలీసు కేసు నమోదయింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయితే కారు ప్రమాదవశాత్తు "కాలువలో పడిందా ఏదైనా కారణం ఉందా"అనేది తెలియవలసి ఉంది. సుద్దపెల్లి గ్రామానికి చెందిన తీర్మాని రమణ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కారును



బయటకు తీశారు. ఈ విషయం తెలియడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు అక్కడ చేరుకొని మృతదేహాన్ని చూసి ఆ ప్రాంతమంతా రోదనలతో మార్మోగింది. ఈ విషయంలో



పెగడపల్లి మండల కేంద్రంతో పాటు సుద్ద పెల్లి గ్రామంలో శోక సముద్రంతో విషాదచాయలు నెలకొన్నాయి. పోలీసులు అన్ని కోణాలలో విచారిస్తున్నారు.

# రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్,ను సన్మానించిన ఆంజనేయస్వామి ఆలయకమిటీ చైర్మన్ దాసరి గంగాధర్

**రాయికల్,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం ఎన్నికైన శుభ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ మాట్లాడుతూ...రాయికల్ పట్టణ అభివృద్ధి కొరకు నూతన కార్యవర్గం అహర్నిశలు కృషి చేస్తూ మంచి కార్యక్రమాలకు శ్రీఆంజనేయ స్వామి అండ దండలు ఉండాలని కోరుకుంటూ వారిని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి,కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి సురేష్,భూక్యరాకేష్ నాయక్, కూనరపు మానస భూమేష్,వేముల మౌనిక రాము, ఎలిగేటి లతిక అనిల్,పల్లికొండ గంగాధర్



బత్తిని మహేశ్వరినాగరాజు,మచ్చ గంగా లక్ష్మిశేఖర్ పుర్రె శ్రీధర్,కల్లెడ చిన్నధర్మపురి మరియు ఆలయ కమిటీ సభ్యులు నోముల జ్యోతి రాజేందర్,రాయిళ్ల ప్రభాకర్,కల్లెడ రాజు,సందెల గణేష్,నాయకులు బత్తిని చిన్న భూమయ్య,బాపురపు నరసయ్య, కడకుంట్ల నరేష్ బొమ్మకంటి నవీన్,కాటిపెల్లి రామ్ రెడ్డి దువ్వక రాజరెడ్డి,బాపూరపు రాజీవ్ బొద్దుల శివకుమార్ వాసం ప్రసాద్,ఆడెపు రాంప్రసాద్, ఆలయ అర్చకులు సతీష్ శర్మ మరియు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# నేర్దం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన








**500 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,ఉచితంగా అద్దాలు,హోమియోపతి మెడిసిన్స్ పంపిణీ..**

**ఉప్పల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** నేర్దం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఛైర్మెన్ నేర్థం భాస్కర్ గౌడ్,డాక్టర్ నేర్థం మనుషాగౌడ్,ల ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు,అద్దాలు,హోమియోపతి మెడిసిన్స్,ను పంపిణీ చేశారు. ఉప్పల్ శ్రీనగర్ కాలనీలోని సత్తిరెడ్డి స్కూల్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి స్థానిక కాలనీ సంఘాలు అధ్యక్షులు ఓం ప్రకాష్ ప్రభాకర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి, అంజయ్య శ్రీనివాస్ కొండల్ బాల్ రెడ్డి,శ్రీకాంత్ నాగరాజు చిలుకానగర్ డివిజన్ సీనియర్ నాయకులు అంబటి జగదీష్,ఈరెల్లి రవీందర్ రెడ్డి గుడి మధుసూదన్ రెడ్డి,రవీందర్ ముదిరాజ్ పిట్టల నరేష్,సత్యరాజ్ గౌడ్,నర్సింగ్ రావు తిరుపతి పాపిరెడ్డి సికందర్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేర్థం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...మానవసేవే మాధవ సేవ అని పేర్కొన్నారు. ఉచిత మెగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం ప్రజలనుంచి ఆదరణ లభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సుమారు 500మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారిని పరీక్షించి అవసరమైన హోమియోపతి మందులను పంపిణీ చేశారు.


# రోడ్డుపై డ్రైనేజీ మురుగు నీరు ప్రవహిస్తున్న పట్టించుకోరా.?

**ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఎర్రం శ్రీనివాస్**

**ఉప్పల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ రామంతాపూర్, భాగాయత్ ప్రాంతాలలో రోడ్లపై యదేచ్ఛగా డ్రైనేజీ మురుగు మట్టి కుప్పలు,ఎక్స్పైరీ అయిపోయిన మెడిసిన్ రోడ్డు పైనే పడేస్తున్నారు. వాటిపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడినుండో సెప్టిక్ ట్యాంకులు వచ్చి భాగాయత్ నందుమురుగును పడేస్తున్నారని అంతేకాకుండా మ్యాన్ హోల్స్ నందు కెమికల్స్ను పోస్తున్నారని,మట్టి కుప్పలను యదేచ్ఛగా రోడ్డుపైన పారబోసి వెళ్లిపోతున్నారని




ఆరోపించారు. ఈ సమస్యలపై అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. విపరీతమైన దోమలతో ప్రజలు అల్లాడుతుంటే ఇలాంటి చర్యల వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. వీటిపై



నియంత్రణ లేకపోతే రాబోయే రోజుల్లో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ప్రజలను ఇబ్బంది కలిగించే వారిపై ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎర్రం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## తట్లవాయి సర్పంచ్ ఆకుల మల్లేశం గ్రామంలో పెళ్లి చేసుకున్న ఆడబిడ్డకు రూ.5016 కానుక..



**రాయికల్, ఫిబ్రవరి22(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం పంచాయతీ ఎన్నికల్లో పెండ్లి చేసుకునే ప్రతి ఆడ బిడ్డకు రూ. 5016 కానుకగా ఇస్తా అని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఆదివారం తాట్లవాయి గ్రామానికి చెందిన సట్టాజీ సుజాత తిరుపతి,ల కుమార్తె సౌమ్య వివాహం నిర్మల్ జిల్లా కనకాపుర్ గ్రామంలోని కెవిఎస్ఆర్ గార్డెన్ లో జరగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి రూ. 5016 లు కనుకగ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇట్టి విషయం పై సర్పంచ్ ఆకుల మల్లేశంపై హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి,సురేందర్ నాయక్, ఉపసర్పంచ్ మారుపాక నారాయణ,మాజీ సర్పంచ్ కోసరి మహేష్, వార్డుమెంబర్ నుతికట్ల వెంకటీ,రాకేష్, శశికుమార్లు పాల్గొన్నారు.

## సౌదీలో మరణించిన అల్లీపూర్ కట్ట గంగన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సౌదీ మిత్రులు



**రాయికల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన కట్ట గంగన్న ఇటీవల సౌదీలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న సౌదీ అల్లీపూర్ సంఘం సభ్యులు తలా కొంచెం డబ్బులు పోగు చేసి ఆదివారం గంగన్న భార్యకు రూ. 1,36, 830లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎల్లవేళలా తోడుగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని గ్రామ సర్పంచ్ రాయికల్ మాజీ ప్రజాపరిషత్ కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ అబ్దుల్, మొఖిద్ గ్రామస్తులు అభినందించారు

## రాజనీతిజ్ఞుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిరస్మరణీయుడు..


**గజ్రే కిషన్.**



**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** భారత జాతీయోద్యమంలో చెరగని ముద్రవేసి,హిందూ ముస్లిం ఐక్యత కోసం తుది శ్వాస వరకు పోరాటచేసిన భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో మేధావిగా పండితుడిగా గొప్ప వక్తగా, రాజనీతిజ్ఞుడిగా వెలుగొందిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మరణలో నేడు దేశం నివాళులర్పిస్తోందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జియాగూడ డివిజన్ అధ్యక్షులు గజ్రే కిషన్ ఆయన సేవలను స్మరించుకొంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జియగూడ డివిజన్ ఇమాంపురా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గజ్రే కిషన్ మాట్లాడుతూ...1888 నవంబరు11న మక్కాలో జన్మించిన ఆజాద్ (అసలు పేరు అబుల్ కలాం మొహిద్దీన్ ఖైరుద్దీన్),చిన్నతనంలోనే అరబిక్,పర్షియన్,టర్కిష్ మరియు ఉర్దూ భాషల్లో అసాధారణ పాండిత్యాన్ని సంపాదించి'అద్భుత మేధావి'గా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తన 12వ ఏటనే 'నైరింగ్ ఎ ఆలం'పత్రికను వెలువరించిన ఆజాద్,జాతీయోద్యమ దిశగా ప్రజలను ఉత్తేజితులను చేసేందుకు'అల్ హిలాల్','అల్ బలాగ్' వంటి ఉర్దూ పత్రికలను నడిపారని,బ్రిటిష్ ప్రభుత్వం ఈ పత్రికలను చూసి కలవరపడి పలుమార్లు నిషేధించినప్పటికీ ఆయన తన పోరాటాన్ని ఆపలేదని స్వాతంత్ర్య కాంక్షతో పదేళ్ల ఏడు నెలల పాటు దేశంలోని వివిధ జైళ్లలో కఠిన కారాగార శిక్షలను అనుభవించారని తెలిపారు. సహాయ నిరాకరణ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని జాతీయ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగారన్నారు. 1923లో భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షత వహించి అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడిగా రికార్డు సృష్టించారని,1939 నుండి 1946 వరకు క్లిష్ట కాలంలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉండి దేశానికి దిశా నిర్దేశం చేశారన్నారు. స్వతంత్ర భారతదేశంలో గాంధీజీ ఒత్తిడి మేరకు 1947జనవరి15న తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని నేడు మనం చూస్తున్న ఐఐటీలు,అకాడమిక్,సాంకేతిక విద్యా సంస్థలకు ఆయనే పునాదులు వేశారని,గుర్తు చేశారు. ఆధునిక భారత విద్యా వ్యవస్థకు రూపశిల్పిగా నిలిచిన మౌలానా ఆజాద్1958 ఫిబ్రవరి 22న తుదిశ్వాస విడిచారని,వ్యవస్థ ఆయనకు రుణపడి ఉందన్నారు.

# గ్రామ ఆడపడుచు వివాహంకు రూ.10వేలు ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్

**అందోల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో ఇచ్చిన మాటకు కట్టుబడి తన గ్రామ ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ కానుకగా ఎన్నికల మెనిఫేస్టో మొదటి కానుక ఆడపడుచుకు రూ.10వేలు ఇవ్వడం జరిగింది.గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు హస్నాబాద్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉంటామని చెప్పిన మాటను సర్పంచ్ తులసి& హన్మంతు నిలబెట్టుకున్నారు.ఇందులో భాగంగా ధన్నారం సత్యమ్మ,అంబయ్య దంపతుల కుమార్తె ఆడపడచు సోని వివాహానికి హాజరై మొదటి కానుకగా రూ.10వేలు చెక్కు అందజేయడం జరిగింది. గ్రామ ఆడబిడ్డలు ఆనందంగా ఉండాలని వారి తల్లిదండ్రులకు వివాహ సమయంలో మా వంతు చిన్న సహాయం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నామని నూతన వధూవరులను కుటుంబ సమేతంగా ఆశీర్వదించి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే నాలుగు సార్లు మండలంలోనే హస్నాబాద్ ముదిరాజ్ బిడ్డగా పేరు తెచ్చిన నన్ను మా మాకుటుంబాన్ని ఆదరించిన గ్రామ ప్రజలందరికి శిరస్సు వంచి నమస్కరించి మొక్కుతూ,పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉండి సేవచేస్తానని తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రవణ్ కుమార్,గ్రామ యువకులు మోటికే అంజి,బోయిని గాంధీ,భూపాల్, అఖిల్ కృష్ణ శ్రీకాంత్,నారాయణ,వై.గుండయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బీరప్పగడ్డ ప్రజల ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యం



బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శివకుమార్





**ఉప్పల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్‌లో బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,బిజెపి యువ నాయకులు రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీఅభయ ట్రస్ట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఎంబిసి మొదటి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ...శివకుమార్ లాంటి యువ నాయకులకు రాజకీయాల్లో సరైన అవకాశాలు ఇస్తే, సమాజానికి మరింత సేవలు చేస్తారని పేర్కొన్నారు. సేవాభావం ఉన్న యువత ముందుకు రావాలని, అలాంటి నాయకత్వం భవిష్యత్తు రాజకీయాలకు అవసరం."అని పేర్కొన్నారు.అలాగే చిలుకానగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గొనే శ్రీకాంత్,యువత సేవా భావాన్ని ప్రశంసించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో వందలాది మంది ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, రక్తపోటు,షుగర్,సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేశారు.నిర్వాహకులు రాచకొండ శివకుమార్ మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యం కాపాడటం మాటల్లో కాదని కార్యాల్లో చూపించాలనే నమ్మకంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు.బీరప్పగడ్డ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటానని వెల్లడించారు.

## ఆల్ ఇండియా ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** ఆల్ ఇండియా ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏఐఏసీఈఏ)జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం న్యూఢిల్లీ హోటల్ ఆరాలో నిర్వహించారు.ఈ సమావేశంలో సంస్థను మరింత బలంగా,ఐక్యంగా ప్రభావవంతంగా మార్చేందుకు కొత్త జాతీయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులుగా పొలిమెట్ల చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శిగా ఆశిష్‌కుమార్‌సింగ్,కార్యదర్శిగా పూజారెడ్డి,సంయుక్త కార్యదర్శులుగా బండి సుధాకర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా తనికొండ స్నేహలతలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పొలిమెట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ...ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత,వేతన సవరణ,సర్వీసుల రెగ్యూలరైజేషన్,ఇతర పెండింగ్ డిమాండ్ల సాధన కొసం కొత్తగా ఏర్పడిన కమిటీ సమిష్టిగా పని చేస్తుందన్నారు.ఎయిడ్స్ కంట్రోల్ ప్రొగ్రామ్‌లో పని చేస్తున్న అన్ని ఉద్యోగుల సంక్షేమం,గౌరవం,ఐక్యత, న్యాయమైన హక్కుల కోసం కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఎలా పోరాటం కొనసాగించిందో ఇకముందు కూడా సంస్థ ముందుండి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# నా కొడుకు వివాహానికి వచ్చి ఆజంటను ఆశీర్వదించండి

దేవర శ్రీనివాస్.

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** నా కొడుకు వివాహానికి వచ్చి ఆజంటను ఆశీర్వదించండి అని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ పలువురు ప్రముఖులను కలసి మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానించారు.దేవర శ్రీనివాస్ సతీమణి జోష్ణ,ల కుమారుడు హరిహరన్ కు బోడ రాజు సతీమణి అనిత కూతురు పూజితతో ఈనెల 26 గురువారం ఫిబ్రవరి 2026న ఉదయం 10. గురువారం15 నిమిషాలకు వివాహం వేదిక శు భం కన్వెన్షన్ సెంటర్ నాగోల్ వేదికగా జరుగు వివాహం జరుగునాని,నా కొడుకు వివాహానికి మిమ్మల్ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను ఆ జంటను ఆశీర్వదిస్తు మా ఆతిధ్య స్వీకరించవలసిందిగా కోరుతూ హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను,తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, లను మర్యాదపూర్వకంగా కలసి వివాహ మహోత్సవ పత్రికలను అందజేసి ఆహ్వానం పలికారు.



# నాయకత్వం మీది-నమ్మకం మాది

**అరుణ్ పటేల్ అండతో ఖాసీం గౌడ్ గెలుపు**

**బాలకృష్ణనగర్ కాలనీ అధ్యక్షుడిగా కాశీమ్ గౌడ్ 421 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం..**



**ఉప్పల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** వెంకట్ రెడ్డినగర్ డివిజన్ బాలకృష్ణనగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ బలపరిచిన అభ్యర్థి ఖాసీంగౌడ్ అధ్యక్షుడుగా 421ఓట్ల మెజారిటీతో గెలుపు పొందారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ. ఈ విజయం కాలనీ ప్రజలకు అభివృద్ధికి దక్కిన గౌరమని పేర్కొన్నారు. ఖాసీంగౌడ్ కి మద్దతు తెలిపి గెలిపించిన కాలనీ వాసులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,అరుణ్ పటేల్,ల నాయకత్వంలో కాలనీ మరిన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని,అధ్యక్షుడిగా ఎన్నికైన కాసింగౌడ్ వెల్లడించారు.

## నిజాంపేటలో ముళ్ళపొదలు తొలగింపు..



**నిజాంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో పేరుకుపోయిన ముళ్లపొదలను ఆదివారం సర్పంచ్ చలిమేటి నరేందర్ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో తొలగించారు.ఈ పొదల్లో పందులు చేరుతూ భక్తులకు ఇబ్బందిగా మారడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే చెరువు కట్టపై ఉన్న ముళ్ల చెట్లను తొలగించి,ఆ స్థానంలో నీడ నిచ్చే కొత్త మొక్కలను నాటుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గేరిగంటి బాబు,వార్డు సభ్యులు బండారి ఎల్లం,ప్రశాంత్,కరోబార్ కొండల్ రెడ్డి,కిషోర్ గౌడ్,పంజా బాబు,తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడి అమానుషం..

బీఎస్పీ నేత టప్ప భానుచందర్



**చేగుంట,ఫిబ్రవరి22 (సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబం పై జరిగిన దాడిలో పసిపాప మరణించడం అమానుషం అని దాడిని బహుజన్ సమాజ్ పార్టీ చేగుంట మండల అధ్యక్షుడు టప్ప భానుచందర్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటు అని ఘటనకు పాల్పడ్డ వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దాడికి కారణమైన నిందితులను తప్పించేందుకు నామమాత్రపు కేసులు పెట్టి రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారుని పసి పాప మృతికి కారణమైన వారిపై బిఎన్ఎస్ 316,బిఎన్ఎస్ 316(3) జువెనైల్ జస్టిస్ యాక్ట్ 75 ప్రకారం కేసులు పెట్టి,నిందితులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.కులవివక్షతో రజక కుటుంబంపై దాడి చేసి పసి బిడ్డ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## నీటి సమస్యకు తక్షణ పరిష్కారం..



**చెన్నూర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని 5వ వార్డు మాదిగా దళిత వార్డులో స్టార్టర్ చెడిపోవడంతో గత కొద్ది రోజులుగా తీవ్రమైన నీటి సమస్య నెలకొంది. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో వార్డ్ మెంబర్ అయిత అనూషనరేష్‌కు సమాచారం అందించగా,వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన స్వంత ఖర్చులతో స్టార్టర్ మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.దీంతో వార్డులోని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన వార్డ్ మెంబర్‌కు స్థానికులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయిత నరేష్, వడ్లకొండ పవన్,సుందిల్లా రాజబాపు,సకినారపు రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధి చేసేందుకు బీజేపీకి అవకాశం ఇవ్వండి..

పడాల అనంతకృష్ణ



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి22 (సూర్యరేఖ)** హైదరాబాద్ అభివృద్ధి చేసేందుకు బీజేపీకి అవకాశం ఇవ్వండి అని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు పడాల అనంతకృష్ణ ఓటర్ మహాశయులను కోరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పడాల అనంతకృష్ణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ పార్టీకి 10 సంవత్సరాలు తెలంగాణ సమాజం యొక్క సంపద దోచుకొందని,కాంగ్రెస్ పార్టీకి కేవలం 2 సంవత్సరాల్లు సరిపోయుందని ఇకనైనా ప్రజలు మేలుకోవాలని,వచ్చే జి.హిచ్.ఎమ్.సీ ఎన్నికల్లో దోచుకునే పార్టీలకు కాకుండా మన హైదరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక్క అవకాశం భారతీయ జనతా పార్టీకి ఇవ్వవలసిందిగా ఓటర్ మహాశయులను బీజేపీ పక్షాన కోరుతున్నామని పడాల అనంతకృష్ణ ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు.

# తాగునీటిలో మురుగునీరు సరఫరా సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్

**ఉప్పల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** పఠాన్ బస్తీ,ఓల్డ్ మల్లాపూర్‌లో తాగునీటి పైప్ లైన్‌లో మురుగు నీరు కలిసిన తీవ్రమైన సమస్యను తక్షణమే పరిష్కరించామని గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు.బస్తీబాట కార్యక్రమంలో స్థానిక ప్రజలు ఈ సమస్యను తన దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించిన నెమలి అనిల్ కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఎమర్జెన్సీ పనులు చేపట్టించారు.దీంతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు ఉపశమనం కలిగింది.ఈ సమస్యకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం అందించిన మల్లాపూర్ వాటర్ వర్క్స్ ఏఈ.సిరాజ్ వారి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్



మాట్లాడుతూ..."ప్రజల ఆరోగ్యం,ప్రాణ భద్రతే మా మొదటి ప్రాధాన్యమని ప్రజల సమస్యలు తెలుసుకోవడమే కాకుండావాటిని పరిష్కరించడమే మా బాధ్యత"అని స్పష్టం చేశారు.ప్రజల కోసం ఎప్పటికప్పుడు స్పందిస్తూ,సమస్యలపై వెంటనే




చర్యలు తీసుకుంటున్న నెమలి అనిల్ కుమార్ సేవలను స్థానికులు అభినందించారు.

## నిజాంపేట ప్రజావాణికి హాజరుకానున్న కలెక్టర్..



**నిజాంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మండల కేంద్రంలోనీ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరగనున్న ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరుకానున్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి నేరుగా ప్రజల పిర్యాదులు స్వీకరించనున్నారు. కావున నిజాంపేట మండల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తహసిల్దార్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు అందించాలని అధికారులు తెలిపారు.

## కల్తీ కల్లుకు బానిస అయి కనిపించకుండా పోయిన కామారెడ్డి వాసి





**సదాశివనగర్,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి,గాంధారి సదాశివనగర్ మండలాల్లో కల్తీ కల్లు ఏరులై పారుతుంది.అయిన కానీ కామారెడ్డి ఎక్సైజ్ శాఖకి ఎన్ని సార్లు సమాచారం ఇచ్చిన కానీ కల్తీ కల్లు తయారీ దారులను,ముస్తేదారుల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.వివరాల్లోకి వెళితే...కామారెడ్డికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి కల్తీ కల్లుకి బానిస అయి బంధువుల ఇంటికి వెళ్లి వస్తాను అని చెప్పి వారం రోజులు అక్కడే ఉండి కల్లు లేక పిచ్చి ప్రవర్తనతో రాత్రి వేళ అందరూ పడుకున్న తర్వాత బంధువుల ఇంటి నుంచి వెళ్ళి పోయి ఇప్పటికీ రెండు సంవత్సరాలు అవుతున్న తన తండ్రి ఆచూకీ లభించలేదు.అని ఎక్సైజ్ అధికారులకు కల్తీ కల్లు గురించి తెలియ చేసిన ఇప్పటికీ ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు అని తన కుటుంబానికి జరిగిన తండ్రి ఆచూకీ లభించక పడుతున్న బాధ ఇంకా ఎవరు ఈ కల్తీ కల్లుకి బానిసగా మారి కుటుంబానికి దూరం అవ్వొద్దు అని అందర్నీ వేడుకుంటున్నారు.ఈ కల్తీ కల్లు వల్ల చాలా జీవితాలు నాశనం అవుతున్నాయి.అని ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీ కల్లునీ అరికట్టాలి అని కోరుకుంటున్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోనే సేవలు

చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు

**రామాయంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**

మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత,ప్రజలకు తక్షణ సేవలందించడం తమ ప్రధాన లక్ష్యమని రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు స్పష్టం చేశారు.పదవిని అధిరోహించిన అనంతరం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆమె తెలిపారు.ఆదివారం బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బాబాగౌడ్ మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ..."నన్ను నమ్మి గెలిపించిన ప్రతి ఓటరు నాకు ఋణపడి ఉన్న వ్యక్తి.ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే నాకర్తవ్యమని పేర్కొన్నారు.మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇస్తూ తాగునీరు,పారిశుద్ధ్యం, రహదారులు,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లప్పుడూ తెరిచి ఉంటుందని,అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.పట్టణ అభివృద్ధి విషయం



లో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని సమన్వయంతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తూ పారదర్శక వ్యవస్థను అమలు చేస్తామని స్పష్టం చేశారు.చైర్‌పర్సన్ ప్రకటనతో స్థానికంగా సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# నగర శివారు హిమాయత్ సాగర్ లో యువకుడి దారుణ హత్య

యువకుడిని చంపి నిప్పుపెట్టిన దుండగులు..

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**

నగర శివారు హిమాయత్ సాగర్ సమీపంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు.పెట్రలో పోసి మృతదేహాన్ని గుర్తుపట్టకుండా తగులబెట్టారు. వివరాల్లోకి వెళితే..టోలిచౌకి ప్రాంతానికి చెందిన మహ్మద్ అమీర్ అనే యువకుడి మృతదేహాన్ని స్థానికులు హిమాయత్ సాగర్ పరిసరాల్లో కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. డెడ్‌బాడీ పాక్షికంగా కాలిపోయిన స్థితిలో ఉంది.అయితే, మహ్మద్ అమీర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పథకం ప్రకారం హత్య చేసి,ఆపై ఆధారాలు మాయం చేసేందుకు పెట్రోల్ పోసి తగులబెట్టారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ దారుణానికి పాల్పడింది ఎవరనే కోణంలో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే



రాజేంద్రనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలను సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల కారణంగానే ఈ హత్య జరిగిందా. లేక మరేదైనా కారణం ఉందా?అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఈ హత్య వెనుక పాత కక్షలు ఉన్నాయా లేక ఆర్థిక లావాదేవీల వంటి కారణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని ఆరా తీస్తున్నారు.ఘటన జరిగిన తీరును బట్టి చూస్తే, పక్కా పథకం ప్రకారమే దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు

**దర్యాప్తు ముమ్మరం..**

ప్రస్తుతం పోలీసులు ఈ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.బాధితుడు చివరిసారిగా ఎవరితో మాట్లాడాడు?టోలిచౌకి నుండి హిమాయత్ సాగర్ వరకు అతను ఎవరితో కలిసి వచ్చాడు?అనే అంశాలపై కాల్ డేటా రికార్డులను విశ్లేషిస్తున్నారు.అనుమానితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లా టిఎన్జీవో ఆధ్వర్యంలో కేంద్ర సంఘం అధ్యక్షుడికి వివాహ వార్షికోత్సవ వేడుకలు



**మంచిర్యాల,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్‌రమ పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి, నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు,టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి,భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి,పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,మేనేని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే నా బలం..బలగం..

33వ డివిజన్ కార్పొరేటర్ ఎంబాడి కుమారస్వామి విజయోత్సవ ర్యాలీ




**నస్పూర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** ప్రజల సమస్యలు నిత్యం తెలుసుకుంటూ తనను నమ్మిన వారికి అండగా నిలిచే నాయకుడు,ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అన్ని రకాల సేవలు అందిస్తూ,ప్రజలే నా బలం నా బలగం అంటున్న 33వ డివిజన్ కార్పోరేటర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంబాడి కుమారస్వామి విజయోత్సవ ర్యాలీని ఘనంగా ఆదివారం ఎస్ఎల్ఆర్ కాలనీ నుంచి ప్రారంభించి, గాయత్రినగర్ విద్యానగర్,రిటైర్మెంట్ కాలనీల మీదుగా,ప్రతి ఇంటికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి పూలమాలలు శాలువాలతో కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ ఎంబాడి కుమారస్వామి మాట్లాడుతూ. డివిజన్ ప్రజలు నన్ను ఆదరించి అండగా నిలిచారని,వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని,ప్రజా సేవే లక్ష్యమని,డివిజన్ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఆర్ కాలనీవాసులు డివిజన్ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి..

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**వెల్దుర్తి,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** పదవ తరగతి చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి ప్రత్యేక తరగతులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకుని, సబ్జెక్టులను ఎలా అభ్యసించాలి,మంచి మార్కులు ఎలా సాధించాలనే విషయాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలికి,విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.తూచా తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాలని,టీవీ,మొబైల్ ఫోన్, సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలని తెలిపారు.ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు.అలాగే పాఠశాల సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యంపై కూడా దృష్టి సాధించాలని సూచించారు.కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రామాయంపేటకు అవార్డుల పంట





**రామాయంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** సేవయే పరమావధిగా 1990లో లయన్స్ క్లబ్ రామాయంపేట స్థాపించబడి నిరంతరాయంగా 36 సంవత్సరాల నుండి ఆర్తులకు తమదైన శైలిలో సేవలందిస్తు వస్తుంది.కాగా శనివారం సాయంత్రం సికింద్రాబాద్ లోని లయన్స్ భవన్ లో జరిగిన “ఎంపవర్ అవార్డుల ప్రధానోత్సవం“లో ఎక్సలెంట్ రక్తదాన శిబిరంల నిర్వహణ,పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటడం ఆరోగ్య శిబిరంలో నిర్వహణ ఉచిత మధుమేహ వ్యాధి నిర్మూలనకు కృషి,అలాగే ఉత్తమ పత్రికా సంబంధాలకు గాను ఐదు ఉత్తమ అవార్డులను 2024-2025 సంవత్సరపు లయన్స్ జిల్లా 320- డి గవర్నర్ లయన్ నగేష్ పంపాటి రామాయంపేట క్లబ్ కార్యదర్శి లయన్ పోడేండ్ల లక్ష్మణ్ యాదవ్,జిల్లా కార్యదర్శి లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,లకు ప్రధానం చేయడం జరిగింది.గడచిన సంవత్సరంలో లైన్స్ క్లబ్ రామాయంపేట ఉత్తమ సేవలను నిర్వహించడానికి కృషి చేసిన లయన్ పోడేండ్ల లక్ష్మణ్ యాదవ్,కు ఎక్సెంట్ కార్యదర్శిగా రక్త అవయవ దానాలకు అవగాహనకు విశేష కృషి కల్పినందుకు లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డికి ఎక్సలెంట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ,రీజియన్ లో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు కృషిచేసిన టి.శేషచారికి ఉత్తమ రీజియన్ కార్యదర్శిగా వ్యక్తిగత అవార్డులను అందజేయడం జరిగింది.లయన్స్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ...గత 36 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ రామాయంపేట పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందడం జరుగుతుందని,అలాగే సభ్యులందరూ కూడా సేవా తత్పరత గుణంతో ఆర్తులకు సేవలందించడం జరుగుతుందని కొనియాడారు. లయన్ ఏ.అమర్నాథ్ రావు,లయన్ ఎం. విజయలక్ష్మి,లయన్ డి.నరసింహారాజు,లతోపాటు ఫాస్ట్ గవర్నర్లు సి.హెచ్ ప్రకాశరావు ఎస్.ఎస్.శ్యామ్ కుమార్,జి.ఆర్ సూర్యరాజ్ ఓబుల్ రెడ్డి,లతోపాటు జిల్లాలోని పలువురు లయన్స్ నాయకులు పాల్గొని రామాయంపేట సేవలను అభినందించారు.

# కన్నుల పండుగగా ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం






ఆడి పాడిన చిన్నారులు

**మణికొండ,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** పుప్పాలగూడలోని ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక మదుర బ్యాంకెట్ హాల్లో జరిగిన యాన్యువల్ డే సెలబ్రేషన్స్ లో పాఠశాల చిన్నారులు ఆడి పాడారు.ప్రిన్సిపాల్ కె.సబిత దగ్గరుండి కార్యక్రమాలను నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్ బహూకరించారు.పీపీ 2పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించి సర్టిఫికెట్లు అందచేశారు.

**ప్రాథమిక విద్య ముఖ్యమైనది..**

**ఈజీఎస్ కిడ్స్ స్కూల్ నిర్వాహకులు బెంజిమెన్ పాల్,ఎస్తేర్ పాల్**

చిన్నారులకు ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైనదని నాగారంలోని ఈజీఎస్ కిడ్స్ స్కూల్ నిర్వాహకులు బెంజిమెన్ పాల్,ఎస్తేరు పాల్,లు అన్నారు చిన్నప్పుడు వారు నేర్చుకున్న చదువు పెద్దగైన తరువాత కూడా గుర్తిండి పోతుంద





న్నారు.చిన్నప్పటి నుంచే ప్రాక్టికల్ విద్యాబోధన మంచిదన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాల స్థాపించాం..

**డైరెక్టర్ డి.శాంతిరాజ్**

మేం చదువుకునే రోజులలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డాం..పోటీ ప్రపంచంలో చిన్నారులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్లో పుప్పాలగూడ ప్రాంతంలో స్నేహితులతో కలిసి స్థాపించడం జరిగింది.విద్యార్థులను ఉత్తమ పోరులుగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాము.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్ పాఠశాల నిర్వాహకుల కుటుంబ సభ్యులు బత్తుల షాలిని డేవిడ్ రాజు, పమ్మి రాజు నళిని పాధ్యాయులు ఏ.శ్వేత,జి. అర్పణ,లక్ష్మీశ్రీ ప్రభాశ్రీ స్వర్ణలత మార్కెటింగ్ ఇంచార్జ్ అనిల్,లు పాల్గొన్నారు.

# మేయర్ ను సత్కరించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ దర్ని మధుకర్,ను మంచిర్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి,పుష్ప గుచ్ఛం అందించి సత్కరించారు.అలాగే సంఘం నాయకులు 33వ డివిజన్ కార్పొరేటర్ అంబటి కుమారస్వామిని 28వ డివిజన్ కార్పొరేటర్ అమృత రాజ్ కుమార్,27వ డివిజన్ కార్పొరేటర్ కొండ్ర రాజేశ్వరి లింగయ్యలను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘానికి సంబంధించిన పలు అంశాలపై,సంఘ అభివృద్ధి,సామాజిక కార్యక్రమాలపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని సంఘ ప్రతినిధులు కోరగా ప్రజల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినట్టు సంఘం నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి,స్వర్ణకార సంఘం జిల్లా సహకార్యదర్శి శ్రీరామోజు సంతోష్ చారి,కొత్తూరి రాజయ్య,రాష్ట్ర కార్పెంటర్ సంఘం నాయకులు కార్పెంటర్ సంఘ అధ్యక్షులు జగదీష్ చారి నస్పూర్ మండల అధ్యక్షులు సిరికొండ సురేందర్, వేదాస్ జిల్లా అధ్యక్షులు మియపురం వీరచారి కార్పెంటర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికొండ రాజేశం,మండల ప్రధాన కార్యదర్శి రాజాచారిలు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో నిమగ్నమైన మంచిర్యాల డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్



**నస్పూర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** 54వ వార్డు కార్పొరేటర్ గా పోటీ చేసి గెలిచిన సల్ల రమ్యమహేష్ నేడు డిప్యూటీ మేయర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే వార్డులోని సమస్యలపై వార్డులో తిరుగుతూ అందరిని సమస్యలు అడిగి తెలుసుకున్నందుకు ఆనందంగా ఉందని కాంగ్రెస్ యువ నాయకులు తాడూరి ప్రశాంత్ తెలిపారు. ఆదివారం 54వ వార్డులో నెలకొన్న ప్రతీ సమస్యను తీర్చే దిశగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.వార్డులో ఎల్లవేళలా యువతకు,వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్న సల్ల రమ్యమహేష్ కు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాస్,తూముల శ్రావణ్,బైర సుందర్,మేకల రాజశేఖర్,దొడ్డి మహేష్,ఏనుగుల అనిల్ నాయకులు పాల్గొన్నారు.

## మేఘ్య తాండను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

సర్పంచ్ హట్టి సింగ్



**నాగల్ గిద్ద,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** మండల పరిధిలోని మేగ్యతాండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ హట్టి సింగ్ అన్నారు.ఆదివారం మేఘ్యతాండల్లో స్థానిక నాయకులతో కలిసి సుమారు రూ.8లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..






**శివంపేట,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎంతో ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశమయ్యారు.సుమారు 70మంది పూర్వ విద్యార్థులుఈ సమ్మేళనంలో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మధురానుభూతులను పంచుకున్నారు.17 సంవత్సరాలు గడిచిన తర్వాత ఒకేచోట కలుసుకోవడం అందరికీ ప్రత్యేక అనుభూతిని కలిగించింది. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలు,తరగతి గదుల్లో జరిగిన సరదా క్షణాలు,ఉపాధ్యాయుల సూచనలు,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ మళ్లీ కళ్లముందు ప్రత్యక్షమైనట్లు అనిపించాయని పలువురు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మధుసూదన్, సోమశేఖర్, బిక్షపతి,శ్రీనివాస్, సౌభాగ్య,కృష్ణవేణి,ప్రమీలలు హాజరై పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు.విద్యార్థుల అభివృద్ధి పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,జీవితంలో క్రమశిక్షణ,కృషి,సమయపాలన ఎంతో ముఖ్యమని సూచించారు.పూర్వ విద్యార్థులు కూడా తమ ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ,వారి మార్గదర్శకతే తమ విజయాలకు పునాది అని పేర్కొన్నారు.సమ్మేళనం సందర్భంగా పరిచయ కార్యక్రమం, అనుభవాల పంచుకోవడం,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కొందరు తమ విద్యార్థి దశలోని ఫోటోలు ప్రదర్శించి అందరినీ ఆనందంలో ముంచేశారు. పరస్పర సహకారంతో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు.గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందించేందుకు సిద్ధమని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాత బంధాలను మరింత బలపరచడమే కాకుండా, కొత్త ఉత్సాహాన్ని నింపింది.చివరగా సమూహ ఫోటోలు తీసుకుంటూ, ఇలాంటి సమావేశాలు తరచుగా నిర్వహించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని ముగించారు.

# కల్లూరు మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి నివాసంలో సన్మానం





**లక్కినేని సతీష్,కు ప్రత్యేకంగా సన్మానించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ శిలం కోటేశ్వరి,మరియు కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టారాగమయి దయానంద్, లు సన్మానం చేసి అభినందించారు. లక్కినేని సతీష్, తోపాటు కల్లూరు మున్సిపాలిటీలో స్వల్ప మెజార్టీతో పరాజయం చెందిన కౌన్సిలర్లను సన్మానించి గెలుపు ఓటమిలో సమానంగా చూడాలంటూ వారికి భరోసా ఇచ్చారు.మీరు నిరాశ చెందవద్దు మీకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా నేను ఉన్నాను అంటూ హామీ ఇచ్చారు.మీరు పరాజ్యం చెందిన ప్రజల మధ్యనే ఉండాలంటూ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాగా నీరజ చౌదరి,కల్లూరు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్,కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి పొంగులేటి నివాసంలో తేనేటి విందులో పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కోరిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజక వర్గంలోని కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందు ముల పరమేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులు,వాటికి అనుమతితో పాటు కేటాయిం చాల్సిన నిధులకు సంబంధించిన వివరాలను అందజేశారు.ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని చేపట్టడంతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు.అనేక ప్రాంతాల్లో సరైన రహదారులు, తాగునీరు,వర్షపు నీటి కాలువలు మరియు కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. రహదారులు చాలా కాలంగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. వీటికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు.

**-ఉప్పల్ సర్కిల్ లోని పనుల వివరాలు..**

చిలుకానగర్ డివిజన్ గణేష్ దేవాలయం వద్ద, రాఘవేంద్రకాలనీలో కల్వర్ట్ నిర్మాణం,సీతారామా కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం,బీరప్పగడ్డలో గౌడ్స్ శ్మశానవాటిక విశ్వకర్మ శ్మశానవాటిక అభివృద్ధి రామంతాపూర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ విస్తరణ నిర్మాణం బీరప్పగడ్డ చిలుకానగర్ ఉప్పల్ డివిజన్లలో దెబ్బతిన్న సీసీ రోడ్ల వేయడం రామంతాపూర్ భగాయత్‌లో సీసీ రోడ్ల వేయడం

**-కాప్రా సర్కిల్ లో పనుల జాబితా..**

కాప్రా డివిజన్ ఉషోదయ సూపర్ మార్కెట్ ఎదుట వినాయక్ నగర్ ఫేజ్-××లో సీసీ రోడ్డు వేయడం దర్శిని స్కూల్ మరియు యెల్లారెడ్డిగూడ పాత గ్రామ సీసీ రోడ్ల వరకు సీసీ రోడ్డు వేయడం ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటిక ఎడమ వైపున ఉత్తర దిశలో కాంపౌండ్ వాల్ నిర్మాణం ఎల్లారెడ్డిగూడ సాయిబాబా ఆలయం వద్ద బాక్స్ డ్రెయిన్ నిర్మా ణం ఎల్లారెడ్డిగూడ బోడ్రాయి సమీపంలో (జి+1) కమ్యూనిటీ హాల్ నిర్మాణం, శాలివాహన కాలనీ సమీపంలోని తల్లాబావి వద్ద ఓపెన్ జిమ్&వా కింగ్ ట్రాక్ చేయడం చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ రోడ్ నెం.1, శివసాయినగర్ కాలనీలో శ్మశానవాటికకు కాంపౌండ్ వాల్ నిర్మా ణం, వాసవిశివనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ భవనం నిర్మాణం,



**-హెచ్.బి.కాలనీ డివిజన్..**

మంగాపురంలో వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద బాక్స్ డ్రెయిన్ నిర్మాణం,బక్షిగూడ శ్మశానవాటిక వరకు 60అడుగుల రహదారిపై సీసీ రోడ్డు వేయడం,

**మల్లాపూర్ డివిజన్..**

బీరప్పగడ్డ పాత గ్రామంలోని ఈరమ్మగుడి వరకు సీసీ రోడ్డు వేయడం న్యూనరసింహకాలనీ శాంతినగర్‌లో సీసీ రోడ్డు వేయడం,పటాన్ బస్తీ జామా మసీదు నుండి మల్లాపూర్ పాత గ్రామం వరకు సీసీ రోడ్డు వేయడం,నోమా ఫంక్షన్ హాల్ నుంచి గాంధీ విగ్రహం వరకు 2అడుగుల ఆర్‌సీసీ పైప్‌లైన్ మరియు సీసీ రోడ్డు వేయడం వంటి తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చెప్పిన హామీల అమలేది.?

**కార్మికుల్లో పెరుగుతున్న అసంతృప్తి..**

**సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్**

**మందమర్రి,ఫిబ్రవరి22(సూర్యరేఖ)**మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మెడికల్ బోర్డు యథావిధిగా నడిపిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నప్పటికీ,ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదని, దీంతో కార్మికుల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తమవుతోందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ ఆరోపించారు.పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి మెడికల్ బోర్డు యధావిధిగా నడిపిస్తామని చెప్పిన మాట నేటికీ అమలు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మెడికల్ కార్డు పరిమితి పెంచుతామన్న హామీలు ఇప్పటికీ అమలు కాలేదని,సమీక్షలు లేవని, శాసనసభ ఎన్నికలలో కోల్ బెల్ట్ లోని కార్మిక సమస్యలపై ప్రస్తావిస్తూ సింగరేణి కార్మికుల సొంతింటి కల,పెరిక్స్ మీద ఐటి మాఫీ,మారుపేర్ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటలు నేటికీ నీటి మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు. కార్మికుల అసంతృప్తిని సద్దుమణిగించేందుకు ప్రభుత్వ




అనుబంధ సంఘమైన ఐఎన్టీయూసీ నాయకులు ప్రభుత్వంలోని మంత్రులకు వినతి పత్రాలు అందిస్తూ సానుకులత వ్యక్తం చేశారని, త్వరలోనే పరిష్కరిస్తామని,గత 2సం.లుగా చెబుతూ కాలం గడుపుతున్నారని,గుర్తింపు సంఘం మేము ఏమీ తక్కువ కాదన్నట్లు యాజమాన్యంతో మాట్లాడామని త్వరలోనే కమిటీలు వేస్తారని చెబుతూ కార్మికులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.చివరకు కార్మికులకు క్యాలెండరు ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారని, ఉత్పత్తి మాసాల ఇన్సెంటివ్ కూడా పోగొట్టారని, మెడికల్ బోర్డుకు రెండు సంవత్సరాల కాల పరిమితికి ముందే అప్లై చేసుకున్న వారు బోర్డుకు పిలవకపోవడంతో దీనంగా ఎదురుచూస్తున్నారని, మరోవైపు 150మస్టర్లు లేకుంటే యాజమాన్యం డిస్మిస్ లు,ఇంక్రిమెంట్లు కటింగ్ చేస్తూనే ఆపినామని చెప్పిన గుర్తింపు సంఘం మాట్లాడకపోవడం వారి లోపాయికారి ఒప్పందానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. ఈసారి జరిగే శాసనసభ సమావేశాల్లో కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కార్మిక సమస్యలపై,సంస్థకు రావాల్సిన బకాయిలపై కేవలం చర్చించడమే కాకుండా పరిష్కారం చూపి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ,దెబ్బటి శ్రీనివాస్,జడల ప్రవీణ్,నాగవెల్లి శ్రీధర్,పసునూటి శ్రీకాంత్,అలవాల సంజీవ్,జుట్టు అజయ్,చైతన్య రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఎల్లమ్మతల్లి జాతర మహోత్సవాలు...





**శివంపేట,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఆదివారం నుండి ప్రారంభమైన మల్లన్న మరియు ఎల్లమ్మతల్లి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని మొదటి రోజు గంగకు బయలుదేరిన యాదవ సంఘం ఒగ్గు కళాకారులతో కలసి శివంపేట మండల సర్పంచ్,ల ఫోరం అధ్యక్షులు పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళిగౌడ్ మరియు పిల్లుట్ల పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్, గ్రామ ఉపసర్పంచ్ గొల్లస్వామి,వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి,పిల్లి మధు, సీనియర్ నాయకులు బబ్బురి వెంకటేశం,పెద్దపులి అంజనేయులు, గుర్రాల బాలేష్,ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ యువ నాయకులు దినేష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహులు,యూత్ ఉపాధ్యక్షులు రవీందర్,యువ నాయకులు పిల్లి సుధాకర్,సంద్ర విష్ణు, వినయ్ గౌడ్, బండారి శ్రీకాంత్ గ్రామ పెద్దలు,గ్రామం ఆడపడుచులు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సొంత నిధుల నుండి బోరు బావి తవ్వించిన ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త



**శివంపేట,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని డిసెంబర్ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హామీ మేరకు 11వ వార్డులో ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి బోరుబావి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,గ్రామశాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,వార్డు సభ్యులు రెడ్డిపల్లి స్వరూప అశోక్, ముయ్యడ్డి ముత్యాలు,పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, షేర్పల్లి నరేష్,కొవ్వూరి యాదగిరి,పెద్దకోళ్ల విక్రం,మాజీ వార్డు సభ్యులు,వంజరి కొండల్,కొవ్వూరి వెంకటేష్,ముయ్యడ్డి సింహం,పంబలా సంతోష్, కుంట రాజు,సీనియర్ నాయకులు,బాసంపల్లి రామా గౌడ్,దడువై అశోక్, దొడ్ల అశోక్ బాసంపల్లి సుదర్శన్ గౌడ్, వరగంటి రమేష్ గుప్త,రాజీపేట శేఖర్ గడిగూడెపు నాగరాజు,వడ్ల ప్రభాకర్ చారి,కదిర్,లాస్కర్ గొండస్వామి పూలయగారి నాగరాజు పత్రాల త్రినేష్,వజ్జ హరి,వజ్జ శామ్,కుంట లింగం కుంట మైసయ్య,చింతకింది శంకర్,చింతకింది బిక్షపత్తి,కర్రే నర్సింలు పెద్దకొల్లా నర్సింలు, పెద్దకొల్లా ప్రవీణ్,చింత కింది పోచయ్య కర్రే రాజు,రెడ్డి పల్లి పోచయ్య,కిచనోలా పోచం,బోరంపేట దుర్గయ్య పెద్దకొల్లా ప్రశాంత్,పెద్ద కోళ్ల అనిల్,కర్రే కృష్ణ,చింతకింది దసరాత్,కర్రే రవి చింతకింది నర్సింలు,కుంట భారత్,కుంట గణేష్,పెద్ద ఎత్తున పిఎంజి యువసేన సభ్యులు,కాలనీ వాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేప్ రీసెర్చ్ స్టేషన్ రికార్డు అసిస్టెంట్ కోరని మురళి కృష్ణ మృతి బాధకరం..

**మురళి కృష్ణ కుటుంబానికి అండగా నిలిచిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది**




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి22 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ గ్రేప్ రీసెర్చ్ స్టేషన్ లో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న కొరని మురళి కృష్ణ మృతి చెందడం బాధకరమని నాన్ టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు యాదయ్య అన్నారు.కొంత కాలం క్రితం ఆకస్మికంగా మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు నాన్ టీచింగ్,టీచింగ్ ఉద్యోగస్తులంతా అండగా నిలిచారు.ఇందులో భాగంగా తమ వంతుగా ఆర్థిక సహాయం చేశారు.రూ.20,516 నగదును మురళి కృష్ణ భార్యకు చెక్కు రూపంలో రాజేంద్రనగర్ హార్టికల్చర్ కాలేజీలో అందజేశారు.వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు.నాన్ టీచింగ్ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ.చెంచురామయ్య,ఉపాధ్యక్షులు కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రజనీ కాంత్,మినిస్టీరియల్ సెక్రెటరీ కే.ముకేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ.శ్రావణ్ కుమార్,కే.బెంజిమన్ వెంకటస్వామి,పేరి రెడ్డి,చంటి,హరి కృష్ణ,ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**వెల్దుర్తి,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** ప్రజలకు ఆరోగ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను. పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.డిపి షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెల ఉచితంగా మందులను పంపిణీ చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైద్య సేవలో నిర్లక్ష్యం వాయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

**మెదక్,ఫిబ్రవరి 22(సూర్యరేఖ)** ఇంటర్ పరీక్షకు సమయం సమీపించింది.ఈ నెల25 నుంచి షురూ కానున్నాయి.గతంలో మాదిరిగా కాకుండా ఈసారి మరింత పకడ్బందీగా పరీక్షలు నిర్వహణకు చర్యలు చేపట్టారు.నిఘా నేత్రాల నీడలో కొనసాగనున్నాయి.ఆయా ఏర్పాట్ల తీరుపై జిల్లా ఇంటర్ నోడల్ అధికారిణి మాధవి తెలిపారు.



**కేంద్రాల్లో కట్టుదిట్టం..**

గతంలో మాల్ప్రాక్టీస్,చూచిరాతలు,ఒకరి స్థానంలో మరొకరు పరీక్షలు రాయడం వంటి ఘటనలు వెలుగుచూశాయి.వీటితో పాటు ఇన్విజిలేటర్ల విధుల దుర్వినియోగం వంటి వాటికి అడ్డుకట్ట వేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం..ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడంతో ఎప్పుడూ లేనట్లుగా సీసీ కెమెరాల మరమ్మతులు చేయించాం..మౌలిక వసతులు కల్పిస్తున్నాం..

**సీసీ కెమెరాల పర్యవేక్షణ..**

ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రశ్నపత్రాలు భద్రపరిచే చోటు, ప్రవేశద్వారం తదితర అత్యవసర ప్రాంతాల్లో పర్యవేక్షణకు కనిష్ఠంగా నాలుగు గరిష్ఠంగా 10 సీసీ కెమెరాలు ఉంటాయి.వీటిలో వీడియోతో పాటు ఆడియో సైతం నిక్షిప్తమవుతుంది.ఇతరులెవరూ రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం..సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంతో అనుసంధానం చేస్తున్నారు. తద్వారా అక్కడి నుంచే అధికారులు పర్యవేక్షించే అవకాశం ఉంది.పరీక్ష రాసే విద్యార్థులకు సులభంగా సమయం తెలిసేలా అన్ని గదుల్లో గోడ గడియారాలను ఏర్పాటుచేయనున్నారు.

**ప్రత్యేక బృందాలు..**

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా హైపవర్,డీఈసీ,ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశాం..హైపవర్ కమిటీకి అధ్యక్షుడిగా కలెక్టర్,కన్వీనర్గా జిల్లా ఇంటర్ నోడల్ అధికారిణి, డీఈసీ కమిటీ సభ్యులుగా సీనియర్ ప్రిన్సిపల్, సీనియర్ అధ్యాపకుడు,ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందంలో అధ్యాపకులు సభ్యులుగా ఉంటారు.

**24 మందికి ఒకరి చొప్పున..**

ఇన్విజిలేటర్ల నియామక ప్రక్రియ చేపట్టాం. 24మంది విద్యార్థులకు ఒకరి చొప్పున ఇన్విజిలేటర్లు ఉంటారు.మొత్తం 514 మందిని నియమించనున్నారు.

# హస్తి శాఖాహార వంటకాల రుచులను ఆస్వాదించండి





ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మణికొండ పైప్లైన్ రోడ్ లో గల లాలమ్మ గార్డెన్స్ ప్రాంతంలోని దశరథ్ స్క్వేర్ సముదాయంలో బీజేపీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు వ్యాపారవేత్త దేవర వంశీ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన రుచికరమైన రుచులు,వెచ్చని వైబ్లు మరియు మరపురాని సుగంధ వంటకాలు అందించే హస్తి పేరున ఏర్పాటు చేసిన శాఖాహార వంటకాల పాకశాల ప్రారంబోత్సవానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.అనంతరం హస్తి హోటల్ లో అందించిన రుచులను ఆస్వాదించారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...వినియోగదారుల నమ్మకంపై వ్యాపారం నడుస్తుందని,నాణ్యత పాటించి వినియోగదారుల నమ్మకం పెంపొందించుకోవాలని కోరారు.దేవర వంశీ మాట్లాడుతూ. రుచికరమైన రుచులు,వెచ్చని వైబ్లు మరియు మరపురాని వంటకాలతో మేము మీకు అందించడానికి సిద్ధంగా ఉన్నామని,మా ఆతిథ్యానికి సాక్ష్యంగా రండి మరియు నిజంగా ఆహ్లాదకరమైన శాఖాహార భోజన అనుభవాన్ని ఆస్వాదించండి అని,మిమ్మల్ని స్వాగతించడానికి మేము ఉత్సాహంగా ఉన్నామని దేవర వంశీ పేర్కొన్నారు.



## మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రజలకు సందేశం ఇస్తున్న ప్రధాని మోడీ



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** మన్ కీ బాత్ అనే గొప్ప కార్యక్రమంతో ప్రధాని మోడీ దేశ ప్రజలకు దగ్గర అవుతున్నారని బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమాన్ని కాటేదాన్లో గుదూరి అంజి నివాసంలో నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్కు మన్ కీబాత్ ఇన్చార్జ్ గా గుదూరి అంజి వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. ప్రధాని సందేశాలు ప్రతి భారతీయునికి ప్రేరణనిస్తాయని తెలిపారు. ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో నరేంద్రమోడీ పలు ముఖ్య విషయాలపై దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం ఉపయోగకరమన్నారు.ప్రపంచ దేశాలు భారతదేశం సాధిస్తున్న సాంకేతిక అభివృద్ధిని ప్రశంసిస్తున్నాయని తెలిపారు.ఏఐ ద్వారా వ్యవసాయం,పశు సంవర్ధక రంగం,భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని సంరక్షించే పనులు జరుగుతున్నాయని వివరించారు.ఆన్లైన్ మోసాలు,డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్,మెసేజులకు స్పందించకూడదని హెచ్చరించారు.భారతీయ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని అభినందించారు.అలాగే దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ జోగు రవికుమార్, వెంకట్రమణ గుప్తా,బొమ్మ రాజు నరసింహ,వై.నర్సిరెడ్డి,జోగు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** భవానీకాలనీ ప్రేమావతి పేట్ ప్రాంతంలో కొలువైన శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు.ఈ నెల 20వ తేదీన ప్రారంభమైన ఈ వేడుకలు ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించారు.అందులో భాగంగా త్రయానివిక దీక్షతో మూడు రోజులపాటు నూతన సతి సమేత నవగ్రహాలు,శ్రీకాలభైరవ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉదయం 10.27 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. 12.30 గంటలకు విశేషంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఆభగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యుల కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఎ.సత్యనారాయణ రెడ్డి,పి.నీలకంఠం,ఎం.కృష్ణ యాదవ్,సి.బాలరాజ్, టి.అశోక్ కుమార్,టి.రవిపటేల్,పి.హరినాథ్,పి.ప్రదీప్,సి.మోహన్ బాబు, పి.నరసింగ్ సతీష్,ఎన్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి..

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరిన కాలనీవాసులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ బుద్వేల్ లో డ్రైనేజ్ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కోరారు.ఈ మేరకు ఆదివారం కాలనీవాసులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ...కొత్త డ్రైనేజ్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేను కలిసి విన్నవించామన్నారు.రాజేంద్రనగర్ బుద్వేల్ దోబీ ఘాట్ వెనుక వైపు గత నాలుగు సంవత్సరాలుగా నివసిస్తున్నామన్నారు.తమ ప్రాంతంలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం,వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఇళ్లల్లోకి వర్షపు నీరు వస్తుందన్నారు.దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామన్నారు.దీనికి సంబంధించి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిసి డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో జీ.శ్రీనివాస్ రెడ్డి,సతీష్,నరేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుడి జన్మస్థలంలో గ్రాండ్‌గా మొదలైన 'జై హనుమాన్' రిషబ్ శెట్టితో భారీ సీక్వెల్!



విజయనగర సామ్రాజ్య పుణ్యక్షేత్రం, హనుమంతుడి జన్మస్థలంగా భావించే హంపిలోని అంజనాద్రి బెట్ట సాక్షిగా 'జై హనుమాన్' చిత్రానికి ఆదివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఈ భారీ సీక్వెల్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ వేడుకలో చిత్ర బృందంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గత ఏడాది కాలంగా రణవీర్ సింగ్ ప్రాజెక్ట్ వంటి ఇతర పరిణామాల వల్ల ఈ సినిమా ఆలస్యమైనప్పటికీ, నేటి పూజా కార్యక్రమాలతో పనులు అధికారికంగా ఊపందుకున్నాయి. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్రలో 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి నటిస్తుండగా, రానా దగ్గుబాటి ఒక కీలక పాత్రలో మెరవనున్నారు. మొదటి భాగం హీరో తేజ సజ్జా కూడా ఈ సినిమాలో భాగం కావడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ 2026 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ప్రారంభం కానుంది. మొదటి భాగం కంటే విజువల్స్ పరంగా అద్భుతంగా ఉండేలా 'అంజనాద్రి 2.0' పేరుతో సరికొత్త ప్రపంచాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ సిద్ధం చేస్తున్నారు. భక్తి, యాక్షన్ కలగలిపి ఈ చిత్రాన్ని అద్భుత దృశ్యకావ్యంగా మలిచేందుకు చిత్ర యూనిట్ సన్నద్ధమవుతోంది.



# ఈ అవార్డ్ వారికే అంకితమిస్తున్నా: అల్లు అర్జున్

పుష్ప-2 మూవీకి ఉత్తమ నటుడిగా ఫిల్మ్ ఫేర్ అవార్డ్ రావడంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్పందించారు. ఇంత అద్భుతమైన గౌరవం ఇచ్చినందుకు ఫిల్మ్‌ఫేర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఇంతలా ప్రేమించే దేశంలో అవార్డ్ స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలకు తానెప్పుడు విధేయుడినని ట్వీట్ చేశారు. ఈ అవార్డ్‌ను హద్దుల్లేని నా అభిమానుల ప్రేమకు అంకితం చేస్తున్నట్లు బన్నీ ప్రకటించారు. కాగా..కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో ఐకాన్‌స్టార్ ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు. 2024లో విడుదలైన పుష్ప-2 చిత్రానికి ఈ ఘనత సొంతం చేసుకున్నారు. ఈ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, బెస్ట్ మ్యూజిల్ ఆల్బమ్‌కు దేవీశ్రీ ప్రసాద్, ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విభాగంలో రామకృష్ణ అండ్ మోనిక అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా 2024లో ఉత్తమ చిత్రంగా పుష్ప-2 నిలిచింది. ఈ చిత్రం తెలుగు ఇండస్ట్రీలో అత్యధికంగా ఐదు విభాగాల్లో ఫిల్మ్ ఫేర్ అవార్డులు కొల్లగొట్టింది.



# సోషల్ మీడియా ట్రోలింగ్.. సామ్ రియాక్షన్ ఇదే!

దర్శకుడు రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకున్నాక సమంత ముఖం వెలిగిపోతోంది. ఒకప్పుడు విచారంగా కనిపించే తన ముఖం ఇప్పుడు వెయ్యి ఓట్ల బల్బులా ప్రకాశిస్తోంది. ప్రస్తుతం సంతోషకర జీవితం గడుపుతున్న సామ్ మా ఇంటి బంగారం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పెళ్లి తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం! ఈ చిత్రం మే 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

**ఏదీ నన్ను కదిలించలేదు**

ఇదిలా ఉంటే తాజాగా తను సోషల్ మీడియాలో అభిమానులతో చిట్‌చాట్ చేసింది. ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చింది. సోషల్ మీడియాలో వచ్చే ప్రశంసలు, విమర్శలపై మీరు ఎలా స్పందిస్తారు? అని ఓ వ్యక్తి అడిగారు. అందుకు సమంత స్పందిస్తూ.. ప్రశంసలు నన్ను కదిలించలేవు. అలాగే విమర్శలు కూడా నన్ను ఎఫెక్ట్ చేయవు. కానీ, నెగెటివిటీని నా ఇంటివరకు తీసుకొస్తే మాత్రం మిమ్మల్ని బ్లాక్ చేస్తాను.

**దానర్థం అదే..**

అలా నా స్పేస్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకుంటాను. మిమ్మల్ని బ్లాక్ చేశానంటే నేను బాధపడ్డానని కాదు. మీలాంటివారికి నాదగ్గర చోటు లేదని అర్థం అని రిప్లై ఇచ్చింది. మీలోని ఓ ఫన్నీ థింగ్ ఏంటని అడగ్గా.. కిందపడి మరీ నవ్వుతానంది. ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అడగ్గా.. ధ్యానం చేస్తానని బదులిచ్చింది.

**సినిమా**

మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. ఇందులో సమంత పెళ్లయిన అమ్మాయిగా కనిపించనుంది. అలాగే ఆపద వచ్చినప్పుడు కత్తి పట్టేందుకు కూడా వెనుకాడని శివంగిగానూ అలరించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహించింది.



# నిరాశపర్చిన రాజాసాబ్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ప్రభాస్ మరో ఛాన్స్.. !

గ్లోబర్ స్టార్ యాక్టర్ ప్రభాస్ రీసెంట్‌గా రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. టాలీవుడ్ టాప్ లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. ఇదిలా ఉంటే ప్రభాస్ మరోసారి ఇదే బ్యానర్‌లో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఫెయిల్యూర్ తర్వాత ప్రభాస్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌ను కలిసి మరో సినిమా చేస్తానని హామీనిచ్చాడట. బాక్సాఫీస్ ఫలితాలతో సంబంధం లేకుండా ప్రభాస్ తీసుకున్న ఈ నిర్ణయం మరోసారి తన గొప్ప మనసును చాటుతోంది. ప్రభాస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రీయూనియన్ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట. మరి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో..? ప్రభాస్ స్టార్‌డమ్‌కు తగ్గకుండా ఎలివేట్ చేసేలా ఈ కొత్త ప్రాజెక్టు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎప్పుడెప్పుడు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఉంటుందా..? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ప్రభాస్ ఖాతాలో ప్రస్తుతం సలార్ 2తోపాటు ఫౌజీ, స్పిరిట్ సినిమాలున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,